R.N.I.NO : APTEL16159

# జనసూర్య శ్రీ

janasurya. com

సంపుటి : 2 | సంచిక : 192 | అనంతపురము | సంపాదకులు : ఓగేటి భాస్కర | శుక్రవారం 3 నవంబర్ 2023 | పేజీలు -10 | వెల : 5



జైత్రయాత్రలా

## సామాజిక సాధికార యాత్ర

- ప్రజలకు చేసిన మంచిని వివరిస్తున్నాం: మంత్రి బొత్స
- అంబేద్కర్, పూలే ఆశయాలను సీఎం జగన్ అమలు చేస్తున్నారు
- సీఎం జగన్ బడుగు బలహీనర్గాలకు చేసిన మంచిని వివరిస్తాం
- ఎలాంటి అవినీతి లేకుండా పథకాలు అందుతున్నాయి
- గత ప్రభుత్వం హయాంలో జరిగినట్లు అవినీతి ఈ ప్రభుత్వంలో జరగలేదు
- ఇది బడుగు బలహీనర్గాల ప్రభుత్వం: రాజన్న దొర
- ఎన్నికల ఫలితమే సమాధానం చెబుతుంది: ముత్యాల నాయుడు

**అమరావతి/అనకాపల్లి జిల్లా**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సీఎం జగన్ సముచిత స్థానం కల్పించారని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. అనకాపల్లి జిల్లా మాడుగులలో వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర సందర్భంగా మంత్రులు మీడియా సమావేశంలో మాట్లాడారు. అనంతరం బైక్ ర్యాలీ ప్రారంభించారు. అంబేద్కర్, పూలే ఆశయాలను సీఎం జగన్ అమలు చేస్తున్నారని, సీఎం జగన్ బడుగు బలహీనర్గాలకు చేసిన మంచిని వివరిస్తామని మంత్రి బొత్స అన్నారు. కొన్ని పత్రికలు, టీవీలు -మిగతా3లో

# రైతు సాధికారికతకు పెద్ద పీట

- ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టుకోవడమే లక్ష్యం
- రాయలసీమ, దక్షిణ కోస్తాలోని కొన్ని ప్రాంతాల్లో తరచూ కరవు వస్తోంది
- వర్షం కురిసేది తక్కువ కాలమే.. ఆ నీటిని సంరక్షించుకుని వ్యవసాయానికి వాడుకోవాలి
- సదస్సు నిర్వహణకు ఏపీకి అవకాశం ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నాం
- నీటి పారుదల రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది: షెకావత్
- ఇరిగేషన్‌పై ప్రత్యేకంగా ఫోకస్ పెడుతున్నాం
- ప్రపంచ దేశాలకు భారత్ అతిపెద్ద ఎగుమతిదారుగా వృద్ధి చెందుతోంది
- వ్యవసాయ ఉత్పత్తులను పెద్ద ఎత్తున ఎగుమతి చేస్తున్నాం

### నీటి పారుదల రంగంపై సదస్సు జరగడం శుభపరిణామం
### సదస్సులో పాల్గొన్న దేశ,విదేశీ ప్రతినిధులకు కృతజ్ఞతలు
### ఏపీలో సాగునీటి రంగం, వ్యవసాయంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
### ఏపీకి విస్తారమైన తీర ప్రాంతం ఉంది



**విశాఖపట్నం**

నీటి పారుదల రంగంపై సదస్సు జరగడం శుభపరిణామం అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. విశాఖలోని రాడిసన్ బ్లూ హోటల్ సెంట్రల్ వాటర్ కమిషన్, ఏపీ జలవనరుల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐసీఐడీ కాంగ్రెస్ ప్లీనరీని కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న దేశ, విదేశీ ప్రతినిధులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏపీలో సాగునీటి రంగం, వ్యవసాయంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సీఎం జగన్ అన్నారు. ఏపీకి విస్తారమైన తీర ప్రాంతం ఉంది. ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టుకోవడమే లక్ష్యం. రాయలసీమ, దక్షిణ కోస్తాలోని కొన్ని ప్రాంతాల్లో తరచూ కరవు వస్తోంది. వర్షం కురిసేది తక్కువ కాలమే.. -మిగతా3లో

## రూ.2వేల నోట్లు మార్చడానికి కిరాయి మనుషులు..

**ఆర్బీఐ ఆఫీస్ వద్ద హల్‌చల్!**

# రాష్ట్ర అప్పులపై ఆందోళన వద్దు

- గత ప్రభుత్వమే రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది
- టీడీపీ నేతలు మాట్లాడే మాటలకు ఏమైనా అర్థం ఉందా
- కోవిడ్ ఇబ్బందులతోనూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఆగలేదు
- 'స్కిల్ స్కామ్ జీఎస్టీ వల్ల బయట పడింది
- 2018లోనే ఏపీ రాష్ట్రానికి విచారణ చెయ్యమని లేఖ రాశారు
- యనమల ఆరోపణలను ఖండించిన మంత్రి బుగ్గన

**విజయవాడ**

టీడీపీ నేత యనమల రామకృష్ణుడు ఆరోపణలను మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఖండించారు. గత ప్రభుత్వమే రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని విమర్శించారు. రాష్ట్ర అప్పులపై ఆందోళన వద్దని తెలిపారు. టీడీపీ నేతలు మాట్లాడే మాటలకు ఏమైనా అర్థం ఉందా అని ప్రశ్నించారు. ఒకసారి 4 లక్షల కోట్ల మరోసారి 10 లక్షల కోట్ల అప్పు అంటున్నారని దుయ్యబట్టారు. కోవిడ్ ఇబ్బందులతోనూ రాష్ట్రంలో -మిగతా3లో






## స్కిల్ కేసులో 50 రోజుల తర్వాత కూడా ఏం తేల్చలేకపోయారు

- ఆ అద్భుతానికి నేను ప్రత్యక్ష సాక్షిని...
- సజ్జలకు ఈపాటికి అర్థమయ్యే ఉంటుంది: పయ్యావుల
- చంద్రబాబు రాజమండ్రి నుంచి ఉండవల్లి చేరుకునేందుకు 14 గంటలు
- చంద్రబాబు కోసం పోటెత్తిన పార్టీ శ్రేణులు
- చంద్రబాబు కోర్టు నిబంధనలు ఉల్లంఘించారంటున్న వైసీపీ నేతలు
- ప్రెస్ మీట్ పెట్టి సజ్జలకు కౌంటర్ ఇచ్చిన పయ్యావుల
- స్కిల్ కేసులో 50 పైసల అవినీతిని కూడా చూపలేకపోయారన్న కేశవ్

# నిరుద్యోగులకు తీపికబురు

### ఈ నెలలో వరుసగా 23 నోటిఫికేషన్లకు ఏపీపీఎస్సీ ఏర్పాట్లు
### ఎంపీ విజయసాయి రెడ్డి



**అమరావతి నవంబర్ 2: (జన సూర్య శ్రీ)**

రాష్ట్రంలో ఉద్యోగార్థులకు జగన్ ప్రభుత్వం తీపికబురు అందించిందని, ఈ నెలలో వరుసగా 23 నోటిఫికేషన్ల విడుదలకు ఏపీపీఎస్సీ ఏర్పాట్లు చేస్తోందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి చెప్పాడు. సోషల్ మీడియాలో గురువారం రాష్ట్రంలో అభివృద్ధికి సంబంధించి పలు అంశాలను వెల్లడించాడు. నోటిఫికేషన్ లో బాగంగా 100 గ్రూప్–1 పోస్టులు, 900 గ్రూప్–2 పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే నోటిఫికేషన్ ద్వారా వందల సంఖ్యలో -మిగతా2లో



# 7న పుట్టపర్తికి ముఖ్యమంత్రి రాక

### అన్ని శాఖలు సమన్వయముతో పనిచేసే ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి
### జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు

**పుట్టపర్తి, నవంబర్ 2: (జన సూర్య శ్రీ)**

ఈనెల 7వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన రెడ్డి పుట్టపర్తి లో డాక్టర్ వైయస్సార్ రైతు భరోసా– పీఎం కిసాన్ పథకం కార్యక్రమంలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో గురువారం సాయంత్రం స్పందన సమావేశ మందిరంలో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ టీఎస్ చేతన్, పెనుగొండ సబ్ కలెక్టర్ కార్తీక్ , డిఆర్ఓ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు. జిల్లాలో రెండు లక్షల 75 వేల మంది రైతు భరోసా, ప్రధానమంత్రి కిసాన్ యోజన లబ్ధిదారులు ఉన్నారని పేర్కొన్నారు. 7 వ తేదీ ఉదయం 9.30 గంటలకు పుట్టపర్తి ఎయిర్ పోర్టు రాక, పుట్టపర్తి వై జంక్షన్, పోలీస్ పేరడ గ్రౌండ్, రహదారుల వెంట, పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు, ఎయిర్ పోర్టు, ముఖ్యమంత్రి -మిగతా2లో

# లంచాల్ని చట్టబద్ధం చేశామా?

**ఢిల్లీ:** రాజకీయ పార్టీలకు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా నిధులు సమీకరించే పథకం ద్వారా లంచాలను చట్టబద్ధం చేశామా? అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రశ్నించారు. ఎలక్టోరల్ బాండ్స్‌లో అవకతవకలు, గోప్యతల విషయంలో దాఖలైన వాజ్యంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌తోపాటు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బి.ఆర్.గవాయి, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. కేసు విచారణ మంగళవారం మొదలు కాగా..మూడో రోజైన గురువారం కూడా కొనసాగింది.

సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరపున తన వాదనలను కొనసాగిస్తూ... "నిర్ణయం మరీ ఏకపక్షమైంద కానంత వరకూ ప్రయోగాలు చేసే హక్కు చట్టసభలకు ఉంది. ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిన తరువాత ఏమైందన్నది ప్రశ్న. ఆ ధోరణలను బెంచ్ ముందు ఉంచాం" అని ధర్మాసనానికి వెల్లడించారు. ఈ సందర్భంగా న్యాయవాది కనూ అగర్వాల్ కల్పించుకుని మాట్లాడుతూ గతంలో రూ.20 వేల కంటే తక్కువ మొత్తం నిధులు చెల్లించే వారి వివరాలు నమోదు చేయాల్సిన అవసరం ఉండేది కాదని.. పార్టీలు ఈ అంశాన్ని అవకాశంగా మార్చుకుని అధికశాతం విరాళాలు ఈ మొత్తం కంటే తక్కువ ఉండేలా జాగ్రత్త పడ్డాయని, పథకాన్ని దుర్వినియోగం చేశాయని బెంచ్ దృష్టికి తీసుకు వచ్చారు. సోలిసిటర్ జనరల్ దీనికి ఉత్తరమిస్తూ... ప్రస్తుతం కొంచెం అనుమానాస్పదమైన రూ.20 వేల కంటే తక్కువ మొత్తమున్న విరాళాలు తగ్గాయని, ఎలక్టోరల్ బాండ్లు పెరిగాయని తెలిపారు.

ఈ దశలో జస్టిస్ ఖన్నా కలుగజేసుకుని మాట్లాడుతూ రూ.20 వేల కంటే తక్కువ మొత్తమున్న ఎలక్టోరల్ బాండ్లు ఎంత మేరకు వచ్చాయో చూపాలని కోరారు. బాండ్లు ఎక్కువై ఉంటే



ఆ విషయం దీని ద్వారా తెలుస్తుందన్నారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా నిధులు సేకరించేందుకు నిరాకరించిన పార్టీ ఇప్పటికీ అంతకంటే తక్కువ మొత్తమున్న స్వచ్ఛంద విరాళాలను స్వీకరిస్తోందని సోలిసిటర్ జనరల్ తెలిపారు. ఎలక్టోరల్ బాండ్లు పెరిగితే రూ.20 వేల కంటే తక్కువ విరాళాలు తగ్గుతాయని చెప్పారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా నిధులు సేకరించమన్న పార్టీ విషయంలో మాత్రమే రూ.20 వేల కంటే తక్కువ విరాళాలు తగ్గడం లేదని తెలిపారు. అందుకే ఆ పార్టీ పాత పద్ధతి కోసం డిమాండ్ చేస్తోందని ఆరోపించారు. అనంతరం.. కేంద్రం తరపున అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి వాదనలు వినిపిస్తూ.. ఎలక్షన్ ఫండింగ్, పార్టీ ఫండింగ్, క్యాంపెయిన్ ఫండింగ్ ఇవన్నీ కాలిడోస్కోప్ (రంగురంగుల చిత్రాలను ప్రదర్శించే గాజుగొట్టం) లాంటిది. ఇదంతా ఆసక్తికరమైన ప్రయోగాంశమేనన్నారు.

**లంచ్ బ్రేక్ తర్వాత వాదనలు కొనసాగనున్నాయి..**

ఇక రెండో రోజు విచారణలో భాగంగా బుధవారం న్యాయమూర్తులు మాట్లాడుతూ ఎలక్టోరల్ బాండ్లు వాస్తవంగా గోప్యంగా ఉన్నాయా? లేక కొన్ని అంశాలను ఎంపిక చేసుకుని మరీ గోప్యంగా ఉంచుతున్నారా? అని ప్రశ్నించారు. విచారణ కొనసాగుతున్న సమయంలో చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ... "ఇప్పుడు జరుగుతున్నది ఏమిటంటే... వైట్ మనీని తీసుకొచ్చే క్రమంలో సమాచారం అనేది దక్కకుండా చేస్తున్నాం. ఇదీ సమస్య. ఎలక్టోరల్ బాండ్ల ఏర్పాటు ఉద్దేశాన్ని ప్రశంసించాల్సిందే. కాకపోతే అందుకు తగ్గ స్థాయిలో చర్యలు తీసుకున్నామా? అన్నది చూసుకోవాలి." అని వ్యాఖ్యానించారు. ఈ దశలో సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కలుగజేసుకుని మాట్లాడుతూ... "మీ అభ్యంతరం ఏమిటో చెబుతున్నట్లుగా భావిస్తున్నాను..." అని చెప్పారు. "అవును. తీర్పు వెలువడినప్పుడు మాత్రమే మా అంతిమ నిర్ణయం వెల్లడవుతుంది" అని బదులిచ్చారు.

రెండో రోజు కేసు విచారణను సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ప్రారంభిస్తూ... ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని ఉద్దేశించి "గోప్యత", "పారదర్శకత లేమి" వంటి పదాల వాడకంపై న్యాయమూర్తులు నిగ్రహం పాటించాలని కోరారు. పథకం ఉద్దేశం వివరాలను కాన్ఫిడెన్షియల్‌గా ఉంచడం మాత్రమేనని అన్నారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా పార్టీలకు విరాళిచ్చే వారు ప్రతిపక్ష పార్టీల చర్యలకు బాధితులుగా మారకుండా ఉండేందుకు, ప్రతీకార చర్యలకు పాల్పడకుండా నివారించేందుకు మాత్రమే ఈ కాన్ఫిడెన్షియాలిటీ నిబంధన ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. విచారణ ముగింపునకు వచ్చిన దశలో చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ... ఈ ఏర్పాటు తమకు అనుకూలంగా వ్యవహరించే రాజకీయ పార్టీలకు పరిహారం చెల్లించుకునే మార్గంగా మారడం లేదా? అక్రమ చెల్లింపులను చట్టబద్ధమైనవిగా మార్చేందుకు ఉపయోగపడటం లేదా? అని ప్రశ్నించడం గమనార్హం.

## లెఫ్ట్ పార్టీలకు సీట్లు ఇచ్చేది లేదు: కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

**కమ్యూనిస్ట్‌లకు నాలుగు సీట్లు ఇస్తే ఓడిపోతారన్న కోమటిరెడ్డి**

**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వారికి రెండు ఎమ్మెల్సీలు, రెండు మంత్రి పదవులు ఇస్తామని వెల్లడి**

**వారికి సీట్లు ఇస్తే వాటిని బీఆర్ఎస్ గెలుచుకునే ప్రమాదం ఉందన్న కోమటిరెడ్డి**

**సర్వేలు హంగ్ అంటున్నాయి... అప్పుడు ఈ నాలుగు సీట్లు కూడా ముఖ్యమని వెల్లడి**




తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్-కమ్యూనిస్ట్ పార్టీల పొత్తు అంశం ఉత్కంఠగా మారిన విషయం తెలిసిందే. కమ్యూనిస్ట్‌లు కోరుకున్న పలు స్థానాల్లో ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించింది. దీంతో లెఫ్ట్ పార్టీలు తీవ్ర అసంతృప్తితో ఉన్నాయి. తమకు ఏ సీట్లు ఇస్తారు.. ఎన్ని ఇస్తారో చూద్దామని లెఫ్ట్ పార్టీలు వేచి చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో కమ్యూనిస్ట్ పార్టీలతో సీట్ల సర్దుబాటు, పొత్తులపై కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురువారం సంచలన వ్యాఖ్యలు చేశారు. లెఫ్ట్ పార్టీలతో పొత్తు అవసరం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. కమ్యూనిస్ట్ పార్టీలకు నాలుగు సీట్లు ఇస్తే ఓడిపోతారని వ్యాఖ్యానించారు. అలాంటి సమయంలో హంగ్ అసెంబ్లీ వస్తే తమ పార్టీకి నష్టం జరుగుతుందన్నారు. అవసరమైతే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తమ ప్రభుత్వంలో రెండు లెఫ్ట్ పార్టీలకు చెరో ఎమ్మెల్సీని కేటాయిస్తామన్నారు. అలాగే వారిని కేబినెట్లోకి తీసుకొని, రెండు మంత్రి పదవులు ఇస్తామన్నారు. తమ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు తాను ఇదే విషయం చెప్పానన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కమ్యూనిస్ట్ పార్టీలు మనకు లోక్ సభ ఎన్నికల్లో చాలా అవసరమని, కానీ అసెంబ్లీ ఎన్నికల్లో వారికి నాలుగు సీట్లు కేటాయిస్తే వాటిని బీఆర్ఎస్ గెలుచుకునే ప్రమాదం ఉంటుందని, అందుకే అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్సీలు ఇస్తామని అధిష్ఠానం ముందు చెప్పానన్నారు. తన అంచనా ప్రకారం కాంగ్రెస్ కు 75 సీట్లు వస్తాయని భావిస్తున్నానని, కానీ కొన్ని సర్వేలు హంగ్ అంటున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో ఈ నాలుగు సీట్లు కూడా ముఖ్యమని, అప్పుడు కాంగ్రెస్‌కు నష్టం జరుగుతుందన్నారు. వారు సీట్లు అడిగితే ఇచ్చేది లేదని, సీట్లు అడిగితే కనుక తాము పొత్తుకు వ్యతిరేకమన్నారు.

## 7, 11 తేదీల్లో మోడీ

**హైదరాబాద్ :** లంగాణలో పర్యటించారు. ఆ తర్వాత అభ్యర్థుల జాబితాలో బిజీబిజీగా ఉన్న తెలంగాణ బీజేపీ నేతలు.. ఇప్పుడు మళ్లీ ప్రచారంపై ఫోకస్ చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి తెలంగాణ పర్యటకు రానున్నారు. ఈనెల 7, 11 తేదీల్లో తెలంగాణలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారైంది. ఈనెల 7న తెలంగాణ బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ ఆత్మగౌరవ సభకు ప్రధాని మోడీ హాజరుకానున్నారు. అలాగే... 1వ తేదీన పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే మాదిగ, ఉపకులాల విశ్వరూప మహాసభకు కూడా ముఖ్యఅతిథిగా రాబోతున్నారు ప్రధాని. మూడు రోజుల వ్యవధిలోనే రెండు సార్లు ప్రధాని రాష్ట్రానికి రానుండటం ఆసక్తి కలిగిస్తోంది. ప్రధాని మోడీ తెలంగాణ పర్యటనతో మరోసారి రాజకీయం హీటెక్కబోతుంది.

# ఈ చిన్నారి చేసిన పని చూస్తే ముచ్చటేస్తుంది

పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్ హమాస్, ఇజ్రాయెల్ మధ్య భీకర పోరు కొనసాగుతోంది. అక్టోబర్ 7న గాజా స్ట్రిప్ నుంచి చొరబడిన హమాస్ ఉగ్రవాదులు రాకెట్లతో ఇజ్రాయెల్‌పై విరుచుకుపడగా.. ఇజ్రాయెల్ ప్రతికార దాడి చేపట్టింది. ఇరు వర్గాల మధ్య పెద్దఎత్తున కాల్పులు జరుగుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ బాంబుల దాడుల తీవ్రతకు గాజా అల్లాడుతోంది. ఈ భీకర యుద్ధంలో ఇప్పటివరకు 8,525వేల మంది పాలస్తీనియన్లు బలయ్యారు. ఈ నేపథ్యంలో దాడులను ఆపివేయాలని ప్రపంచదేశాలు ఇజ్రాయెల్‌కు పిలుపునిస్తున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు బైడెన్ కూడా ఇదే తరహా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ ఘర్షణకు తాత్కాలిక విరామం ఇవ్వాలని సూచించారు. అయితే ఓవైపు మరణాల సంఖ్య పెరుగుతున్నా హమాస్‌ను నిర్మూలించేదాకా కాల్పుల విరమణ ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ పునరుద్ఘాటించారు. కాల్పులు ఆపడమంటే హమాస్ ఉగ్రవాదులకు, తీవ్రవాదానికి లొంగిపో వడమేనని ఆయన వ్యాఖ్యానించారు. గాజాలో పరిస్థితులు మరి దారుణంగా మారాయి. ఎటు చూసిన శిథిలాలు.. వాటి కింది చిక్కుకున్న మృతదేహాలే కనిపిస్తున్నాయి. కరెంట్, తాగునీరు,



నిత్యవసరాల కొరతతో పాలస్తీనియన్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక ఇజ్రాయెల్-పాలస్తీనాల మధ్య జరుగుతున్న భీకర యుద్ధం నేపథ్యంలో వర్తక, వాణిజ్యాల్లో కుదుపులకు కారణమవుతోంది. ఈ క్రమంలో పాలస్తీనియన్ల కోసం భారీగా నిధులు సమకూరుతున్నాయి. సిరియాలోని ఓ మసీదులో పాలస్తీయన్ల కోసం పలువురు విరాళాలు ఇస్తుండగా, ఓ చిన్నారి సైతం తనకు తోచినంత సహాయం చేసింది. దీనికి సంబంధించిన వీడియో నెటిజన్లను ఆకట్టుకుంటుంది.

# బొగ్గును మించిన నల్లని నది?

ప్రపంచంలోని ప్రతి దేశంలోనూ వందల కొద్దీ నదులు ప్రవహిస్తున్నాయి. వీటిలో కొన్ని నదుల నీరు శుభ్రంగా ఉంటుంది. మరికొన్ని నదుల నీరు మురికిగా ఉంటుంది. అయితే ఇప్పుడు మనం బొగ్గుకన్నా నల్లగా ఉండే నది గురించి తెలుసుకుందాం. ఇది ప్రపంచంలోనే అత్యంత నల్లని నదిగా పేరొందింది.

ఈ నదిలో బొగ్గు కన్నా నల్లటి నీరు ప్రవహించడం వెనుకగల కారణం తెలిస్తే ఎవరైనా ఆశ్చర్యపోతారు. ఆఫ్రికా దేశమైన కాంగోలో రుకీ అనే నది ప్రవహిస్తుంటుంది. ఈ నదిలోని నీరు నల్లగా కనిపించడానికి కారణం.. ఆ నీటిలో కరిగిన సేంద్రియ పదార్థమేనని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. డెయిలీ మెయిల్ తెలిపిన వివరాల ప్రకారం.. రుకీ నదిలోని నీటితో కనీసం చేతులు కడుక్కునేందుకు కూడా ఎవరూ ఇష్టపడరు. ఈటీహెచ్ జ్యూరిచ్ పరిశోధకులు ఈ నదికి సంబంధించిన తమ శాస్త్రీయ అధ్యయనాన్ని ప్రపంచానికి అందించారు. నదిలోని నీటికి నలుపు రంగు రావడానికి కారణం వర్షారణ్యం నుండి సేంద్రియ పదార్థాలు వచ్చి, ఈ నీటిలో కలవడమేనని నిపుణులు చెబుతున్నారు. కాగా ఆఫ్రికన్ దేశమైన కాంగోలో స్విట్జర్లాండ్ కంటే నాలుగు రెట్లు అధికమైన డ్రైనేజీ బేసిన్ ఉంది. దీనిలో కుళ్ళిన చెట్లు, మొక్కల నుండి వచ్చే కార్బన్ సమ్మేళనాలు పేరుకుపోతున్నాయి. ఇవి



వర్షాలు, వరదల కారణంగా నదులలోకి చేరుకుంటున్నాయి. నీటిలో కరిగిన ఇటువంటి కార్బన్ సమ్మేళనాల సాంద్రత అధికంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇది డార్క్ టీ మాదిరిగా కనిపిస్తుంది. దీనికితోడు రుకీ నది.. అమెజాన్ రియో ??నెగ్రా కంటే 1.5 రెట్లు లోతుగా ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద నల్ల నీటి నదిగా పేరొందింది. రుకీ బేసిన్ దిగువన పెద్ద మొత్తంలో పీట్ బోగ్ మట్టి ఉంది. కాంగో బేసిన్‌లోని పీట్ బోగ్‌లలో సుమారు 29 బిలియన్ టన్నుల కార్బన్ ఉండవచ్చని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.

# కేంద్రానికి రాజస్థాన్ సర్కార్ షాక్! ఇద్దరు ఈడీ అధికారుల అరెస్టు

**జైపూర్:** రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పోరు నడుస్తోంది. రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకుల మీద ఈడీ దాడులు జరుపుతుండగా.. రాష్ట్రంలోని దర్యాప్తు సంస్థలు కూడా కేంద్రధీటుగా బదులిస్తున్నాయి. తాజాగా కేసు నమోదు వ్యవహారంలో ఇద్దరు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు లంచం తీసుకుంటుండగా రాష్ట్ర ఏసీబీ (అవినీతి వ్యతిరేక సంస్థ) అధికారులు అరెస్టు చేశారు. ఓ చిట్ ఫండ్‌కు సంబంధించిన ఓ వ్యవహారంలో కేసు నమోదు చేయకుండా ఇద్దరు ఈడీ అధికారులు రూ.15 లక్షల లంచం తీసుకున్నారని ఏసీబీ అధికారులు ఆరోపించారు. వీరిద్దరూ ఆధారాలతో సహా పట్టుబడ్డారని తెలిపారు. విదేశీ మారక నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణలపై రాజస్థాన్ సీఎం అశోక్ గహ్లోత్ కుమారుడు వైభవ్‌ను ఈడీ అక్టోబర్ 30న తొమ్మిది గంటల పాటు విచారించిన విషయం తెలిసిందే దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించింది. రాజకీయ కక్షతోనే కేంద్రం ఈడీ దాడులు జరిపిస్తోందని ఆరోపించింది. బీజేపీ హయాంలో కేంద్ర దర్యాప్తు సంస్థలు విశ్వాసాన్ని కోల్పోయాయని సీఎం గహ్లోత్ అన్నారు. ఈ క్రమంలోనే ఇద్దరు ఈడీ అధికారులను అరెస్టు చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. రాజస్థాన్‌లో నవంబర్ 25న ఎన్నికల జరగనున్నాయి.

## 7న పుట్టపర్తికి ముఖ్యమంత్రి రాక

-మొదటి పేజి తరువాయి

పర్యటన రాక, పోక, ప్రముఖులకు పాసులు మంజూరు చేయడం పుట్టపర్తి ఆర్డిఓ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, పటిష్టమైన భద్రత చర్యలు ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, కాన్వాయ్ సంబంధించిన వివరాలు రవాణా శాఖ అధికారి ఆధ్వర్యంలో చేపట్టాలని ఆదేశించారు. తాగునీరు , శానిటేషన్ సౌకర్యం ఆర్డబ్ల్యూఎస్, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపట్టాలని తెలిపారు. వైద్య శిబిరం, అంబులెన్స్ సిద్ధంగా ఉంచుకోవాలని డీఎం %డ%హెచ్ఓ కు తెలిపారు, శుక్రవారం మరల ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. పుట్టపర్తి శివారు ప్రాంతంలోని వై.జంక్షన్ లో ఉన్న గ్రౌండ్ (ప్రైవేట్ క్రికెట్ మైదానము) లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఆర్ అండ్ బి ,ట్రాన్స్కో, రవాణా ,ఆర్టీసీ, డి ఎస్ ఓ, అన్ని సంక్షేమ శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టి కార్యక్రమంలో విజయవంతం చేయుటకు కృషి చేయాలన్నారు. లబ్ధి దారులతోపాటు ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొనే విధంగా ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకుండా బాధ్యతా యుతంగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, డి ఆర్ డి ఎ పి డి నరసయ్య,పీఆర్ ఎస్ఈ గోపాల్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ డా.ఎం.టి.నాయక్, డిసిఓ కృష్ణ నాయక్, జిల్లా పరిశ్రమల అధికారి చాంద్ భాష, పట్టుపరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రషీద్ ఖాన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామకృష్ణ, ఏపిఎంఐపి పిడి సుదర్శన్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, ఐసిడిఎస్ పిడి లక్ష్మి కుమారి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్ , డిపిఓ విజయ్ కుమార్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, ఎల్ డి ఎం, బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, సిపిఓ విజయ్ కుమార్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఖయ్యుం, చేనేత జోళ్ శాఖ అధికారి రమేష్ బాబు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగులకు తీపికబురు

-మొదటి పేజి తరువాయి

డిగ్రీ లెక్చరర్ల పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. డిసెంబర్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా ఉంటుందని అన్నారు. అవకాశాల్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగార్థులు ఉద్యోగాలు సాధించాలని ఈ మేరకు ఉద్యోగార్థులందరికీ అభినందనలు తెలియజేశారు.

**సాగునీటి అందించడంతో కొత్త చరిత్ర లిఖించిన జగన్ ప్రభుత్వం**

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏటా కోటి ఎకరాలకు పైగా సాగునీరు అందిస్తోందని, సుస్థిర సాగు, ఆహార భద్రత లక్ష్యంగా అన్నదాతకు అన్ని విధాలా అండగా నిలుస్తోందని విజయసాయి రెడ్డి తెలిపారు. సాగునీరు అందించడంలో జగన్ ప్రభుత్వం నవ చరిత్ర లిఖించిందని అన్నారు. ఈ మేరకు గురువారం విశాఖలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రితో కలిసి ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మక ఐసీఐడీ సదస్సు ప్రారంభించారని అన్నారు. దేశంలో 57 ఏళ్ల తరువాత ఈ ప్రతిష్టాత్మక సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ విదేశాల నుండి భారీగా ప్రతినిధులు సదస్సుకు తరలివచ్చారని అన్నారు. నీటి ఎద్దడిని అదిగమించడం, అధిక దిగుబడులు సాధించడమే సదస్సు ప్రధాన ఎజెండా అని అన్నారు.

**వైఎస్సార్ అవార్డు గ్రహీతలకు అభినందనలు**

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక వైఎస్సార్ అచీవ్మెంట్, వైఎస్సార్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డులు అందుకున్న మొత్తం 27 మందికి అభినందనలు తెలియజేశారు, ఎంపికైన రంగాలలో వారు చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. వారు సమాజానికి అందిస్తున్న సేవల ద్వారా భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని భావిస్తున్నానని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు మీద వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సా అవార్డుల పరంపర ఇదే స్ఫూర్తితో కొనసాగుతుందని అన్నారు.

## కాంగ్రెస్ వల్లే 'ఇండియా' పురోగతి తగ్గింది

**పాట్నా:** కాంగ్రెస్ వల్లే ఇండియా కూటమిలో పెద్దగా పురోగతి లేదని బిహార్ సీఎం నితీష్ కుమార్ ఆరోపించారు. ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికలపైనే కాంగ్రెస్ దృష్టి పెట్టిందని విమర్శించారు. అందుకే కూటమిలో దూకుడు తగ్గిందని చెప్పారు. బీజేపీ హటావో.. దేశ్ బచావో పేరుతో పాట్నాలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా కూటమికి కాంగ్రెస్ నాయకత్వం వహించడానికి అందరం అంగీకరించామని తెలిపిన నితీష్ కుమార్.. ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తి అయిన తర్వాతనే ఇండియా కూటమి మరో భేటీ జరిగేలా కనిపిస్తోందని వెల్లడించారు. ఇండియా కూటమి కాంగ్రెస్ వల్లే దెబ్బతింటోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. అందుకే లోక్ సభ ఎన్నికలపై సన్నద్ధత ఆలస్యం జరుగుతోందని చెప్పారు. కాగా.. దేశంలో బీజేపీకి ప్రత్యామ్నాంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిగా ఏర్పడ్డాయి. మొదటి సమావేశం బిహార్ సీఎం నితీష్ కుమార్ నేతృత్వంలో పాట్నాలో జరిగింది. రెండో సమావేశం బెంగళూరు వేదికగా నిర్వహించారు. ఇక మూడోసారి ముంబయిలో ఆగష్టు 31న భేటీ అయ్యారు. లోక్ సభ ఎన్నికల్లో సీట్ షేరింగ్ ప్రక్రియను పూర్తి చేయడానికి ఓ కమిటీని కూడా ఏర్పాటు చేసుకున్నారు. అయితే.. సీట్ల షేరింగ్‌లో పార్టీల మధ్య విబేధాలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం నవంబర్‌లో దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మిజోరాంలలో ఎన్నికలు జరగనున్నాయి. వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ముందు వస్తున్న ఈ ఎన్నికలు చాలా కీలకంగా మారాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల ప్రచారంపైనే దృష్టి కేంద్రీకరించింది.

## రూ.2వేల నోట్లు మార్చడానికి కిరాయి మనుషులు.. ఆర్బీఐ ఆఫీస్ వద్ద హల్‌చల్!

రూ.2 వేల నోట్ల డిపాజిట్ లేదా మార్పిడి సేవలను బ్యాంకు శాఖలు అక్టోబర్ 7 వరకు అందించాయి. ఆ తర్వాత అక్టోబర్ 8 నుంచి ఆర్బీఐ కార్యాలయాల్లో మాత్రమే ఈ నోట్లు మార్చుకునేందుకు వీలు కల్పించారు. దీంతో ఇంకా తమ వద్ద రూ.2 వేల నోట్లు ఉన్నవారు ఆర్బీఐ కార్యాలయాలకు వచ్చి మార్చుకుంటు న్నారు. అయితే కొంత మంది కిరాయి వ్యక్తులు క్యూలైన్లలో హల్‌చల్ చేస్తున్నారు. ఈ మేరకు మీడియాలో రావడంతో ఒడిశా పోలీస్ శాఖలోని ఎకనామిక్ అఫెన్స్ వింగ్ అధికారులు భువనేశ్వర్‌లోని ఆర్బీఐ కార్యాలయానికి చేరుకున్నారు. రూ. 2 వేల నోట్లు మార్చుకునేందుకు ఇక్కడి క్యూ లైన్లలో నిలబడిన వ్యక్తులను.. తమ నోట్లే మార్చుకుంటున్నారా లేదా వేరొకరి కోసం వచ్చారా అని ఆరా తీశారు.

**ఒక్కొక్కరికి రూ.300!**

నోట్ల మార్పిడి కోసం ఆర్బీఐ కార్యాలయం వద్ద క్యూలో ఉన్నంటున్న వారిలో కొంతమంది వేరొకరి నోట్లను మార్చడం కోసం క్యూలో నిల్చుంటున్నారని, ఇందు కోసం రూ.300 కిరాయి తీసుకుంటున్నట్లుగా మీడియాలో కథనాలు వచ్చాయి. ఆర్బీఐ కౌంటర్‌లో రూ. 2,000 కరెన్సీ నోట్లను మార్చుకునేందుకు కొంతమంది కిరాయి వ్యక్తులు వస్తున్నట్లు మీడియా కథనాలు రావడంతో తాము ఇక్కడికి వచ్చినట్లు ప్రత్యేక బృందానికి చెందిన ఒక అధికారి తెలిపారు. నోట్లను మార్చుకోవడానికి క్యూలో నిలబడిన వ్యక్తుల ఆధార్ కార్డులను పరిశీలించామని, వారి వృత్తి గురించి కూడా అడిగామని చెప్పారు. క్యూలో చాలా మంది కచ్చితంగా 10 రూ. 2,000 నోట్లను పట్టుకుని కనిపించారని మరో అధికారి తెలిపారు. కాగా ఆర్బీఐ కార్యాలయాల కౌంటర్లలో ఒక్కొక్కరు గరిష్టంగా 10 రూ.2 వేల నోట్లు అంటే రూ.20 వేలు మాత్రమే మార్చుకునేందుకు వీలుంది. ఈ నేపథ్యంలో క్యూలో నిల్చున్న వ్యక్తులను ప్రశ్నించడమే కాకుండా అక్కడి సీసీటీవీ ఫుటేజీని కూడా అధికారులు తనిఖీ చేశారు. అయితే ఈ వ్యవహారంపై ఒడిశా పోలీస్ ఎకనామిక్ అఫెన్స్ వింగ్ అధికారులు తనను కలవలేదని ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ ఎస్పీ మహంతి తెలిపారు.

# రైతు సాధికారికతకు పెద్ద పీట

-మొదటి పేజి తరువాయి

ఆ నీటిని సంరక్షించుకుని వ్యవసాయానికి వాడుకోవాలి. సదస్సు నిర్వహణకు ఏపీకి అవకాశం ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నాం" అని సీఎం జగన్ పేర్కొన్నారు. ప్రతిష్ఠాత్మక ఎఅఎఆ 25వ అంతర్జాతీయ సదస్సుకు ఆతిథ్యమిస్తుండటం ఎంతో గర్వంగా ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ అన్నారు. విశాఖలో నిర్వహిస్తున్న ఈ సదస్సును కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో కలిసి ఆయన ప్రారభించారు. భారీ సముద్ర తీరం ఉన్నప్పటికీ రాష్ట్రంలో కొన్ని చోట్ల కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయని జగన్ అన్నారు. వాతావరణ మార్పుల కారణంగా వర్షాలు కురిసే రోజులు తగ్గిపోయాయని, కాని వర్షం కురిసినప్పుడు కుండపోత ఉంటుందనే విషయాన్ని నిపుణుల దృష్టికి సీఎం తీసుకొచ్చారు.కుండపోతగా కురిసిన వర్షాన్ని ఒక చోటు నుంచి మరో చోటుకు ప్రభావవంతంగా తరలించడమన్నది ఒక పెనుసవాల్ అని సీఎం జగన్ అన్నారు. ఈ దిశగా చర్యలు చేపట్టగలిగితే వ్యవసాయరంగానికి నీటి కొరత తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సదస్సులో దాని గురించి లోతుగా అధ్యయనం చేయాలని విజ్ఞప్తి చేశారు. సాగునీటి రంగంలో నీటి రిజర్వాయర్లు కీలక భూమిక పోషిస్తాయని కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర షెకావత్ అన్నారు.దేశంలోని కోట్లాది రైతుల జీవనోపాధితో అవి ముడిపడి ఉన్నాయని తెలిపారు. ఎఅఎఆ సదస్సులో ఆయన కీలక ఉపన్యాసం చేశారు. దేశంలో ప్రస్తుతం నీటి నిల్వ సామర్థ్యం 250 బిలియన్ క్యూబిక్ మీటర్లుగా ఉందని




తెలిపారు. 1971లో ఇది 111 బిలియన్ క్యూబిక్ మీటర్లు మాత్రమేనని వెల్లడించారు. నిర్మాణానికి భారీ వ్యయంతో పాటు పునరావాస సమస్యల కారణంగా నీటి నిల్వ సామర్థ్యం పెంచకోవడం సవాల్‌గా మారిందని షెకావత్ అన్నారు.కేంద్ర జలసంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు ఐసిఐడిలోని 54 సభ్యదేశాలు, మరో 20అసోసియేట్ సభ్యదేశాల ప్రతినిధులు పాల్గొని వ్యవసాయరంగ సుస్థిరతకోసం ప్రత్యామ్నాయ నీటి వనరులను ఏవిధంగా వినియోగించుకోలన్న అంశాలపై చర్చిస్తారు. సంప్రదాయ నీటివనరులను అభివృద్ధి చేయడం, నీటిపారుదల వ్యవస్థలను మెరుగుపరచడం, వర్షపు నీటి సంరక్షణ, పొలాల్లో వర్షపునీటిని ఒడిసి పట్టేందకు మార్గాలు, భూగర్భ జలాల పెంపుదల , మురుగునీటిని శుద్ధిచేసి సాగునీటిగా వినియోగించుకునేందుకు ఉన్న మార్గాలు, అధిక దిగుబడులకోసం శుద్ద జలాల వినియోగంపై చర్చిస్తారు..రైతు సాధికారతర అంశంపై సహకార సంస్థలు, నీటి వినియోగాదరల సంఘాల పాత్ర, వ్యవసాయ విస్తరణ సేవలు, రైతులకు ఉపయోగపడే సమాచార వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం, వ్యవసాయరంగంలో సాంకేతికను పెంపొందించడం ,వ్యవసాయ పరిశోధనలు ,ఆవిష్కరణలు, స్కాడా తదితర అంశాలపై ప్యానెల్ డిస్కషన్లు జరుగుతాయి

# చంద్రబాబుపై ఇంకో కేసు నమోదు

-మొదటి పేజి తరువాయి

ఇది 5వ కేసు. చంద్రబాబుపై ఇప్పటివరకు స్కిల్ డెవలప్ మెంట్ కేసు, ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు, ఫైబర్ గ్రిడ్ కేసు, మద్యం అనుమతుల కేసు నమోదైన సంగతి తెలిసిందే.



**చంద్రబాబుపై ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు**

చంద్రబాబు ర్యాలీపై హైదరాబాద్‌లో కేసు నమోదైంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందుకు చంద్రబాబుపై బేగంపేట పోలీసులు కేసు నమోదు చేశారు. అనుమతులు లేకుండా ర్యాలీ చేయడంతో చంద్రబాబు కేసు నమోదు చేశారు. ఎస్ఐ జయచందర్ ఫిర్యాదుతో క్రైం నంబర్ 5312023 కేసు నమోదైంది. ఐపీసీ సెక్షన్ 341, 290, 21 రెడ్ విత్ 76 సీపీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. రెండు గంటల పాటు రోడ్లపై న్యూసెన్స్ చేసి ప్రజలను ఇబ్బందులను గురిచేశారని చంద్రబాబుపై ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ సిటీ టీడీపీ పార్టీ జనరలసెక్రెటరీ జీవీజీ నాయుడు సహా పలువురిపై కేసులు నమోదు చేశారు. సుమారు 400మంది ర్యాలీలో పాల్గొన్నారని పోలీసులు పేర్కొన్నారు.

కాగా, స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో అరెస్టయి, అనారోగ్య కారణాలు చూమించి తాత్కాలిక బెయిలుపై జైలు నుంచి బయుటకు వచ్చిన చంద్రబాబు హైదరాబాద్ చేరుకున్నారు. విజయవాడ నుంచి తిరుపతి వెళ్లాలనుకున్నా.. ఆ పర్యటన రద్దు చేసుకున్నారు. ఇక్కడ ర్యాలీ చేపట్టుడంతో నగర వాసులు నరకం చూశాయిురు. అనుమతుల్లేకుండా, నిబంధనలు ఉల్లంఘించి ప్రధాన రోడ్లపై అడ్డదిడ్డంగా భారీ ర్యాలీ చేయుుడమే కాకుండా, టీడీపీ శ్రేణులు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ కూడా ఉల్లంఘించారు. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న హైుదురాబాద్ నగర పోలీసులు కేసు నమోదు చేశారు.

మంగళవారం రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలైన చంద్రబాబు బుధవారం ప్రత్యేక విమానంలో హైదరాబాద్ చేరుకున్నారు. బాబుకు మద్దతు కోరుతూ అందరూ రావాలంటూ నాయుకులు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేశారు. దీంతో దాదాపు రెండు వేల మంది టీడీపీ కార్యకర్తలు అక్కడకు వచ్చారు. సాయంత్రం విమానాశ్రుయం నుంచి బయటకు వచ్చిన బాబు కాన్వాయ్‌ను అనుసరిస్తూ పార్టీ జెండాలు, ప్లకార్డులతో ముందుకు కదిలారు. బేగంపేట నుంచి జూబ్లీహిల్స్‌లోని చంద్రబాబు నివాసానికి చేరుకోవడానికి దాదాపు మూడున్నర గంటలు పట్టింది. హైదరాబాద్‌లో సాధారణ సమయాల్లోనే ర్యాలీలు, నిరుసనలు, ప్రదర్శనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి. పైగా, ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉంది. దీని ప్రకారం టీడీపీ తెలంగాణలో పోటీ చేయకపోయినా రిటర్నింగ్ అధుకారి నుంచి ర్యాలీకి అనుుమతి పొందాలి. 48 గంటల ముందు దరఖాస్తు చేసుుకోవాలి. ఈ ఉల్లంఘనకు పాల్పడటంతో పాటు ర్యాలీలో వాహనాులను అడ్డదిడ్డంగా నడిపి, అంబులెన్స్‌లకు సైతం దారి ఇవ్వకపోవడంతో హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# స్కిల్ కేసులో 50 రోజుల తర్వాత కూడా ఏం తేల్చలేకపోయారు

స్కిల్ డెవలప్ మెంట్ కేసులో 50 రోజులైనా ఏమీ తేల్చలేకపోయారని టీడీపీ సీనియర్ నేత, పీఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్ అన్నారు. కనీసం 50 పైసల అవినీతిని కూడా ఈ ప్రభుత్వం చూపలేకపోయిందని విమర్శించారు. స్కిల్ అంశంలో, నిధుల విడుదలకు ముందే 10 శాతం పెట్టుబడి అనే విషయం స్పష్టంగా ఉందని వెల్లడించారు.

సీమెన్స్ సంస్థతో కేంద్ర ప్రభుత్వం 2017లోనే ఒప్పందం కుదుర్చుకుందని, కేంద్రం కూడా 90:10 నిష్పత్తిలోనే ఒప్పందం చేసుకుందని తెలిపారు. ఇది మంచి ఒప్పందం అని కేంద్ర కార్యదర్శి లేఖ కూడా రాశారని పయ్యావుల వివరించారు. ఈ నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వ ఒప్పందంపైనా ఈడీతో విచారణ చేయించాలంటారా? అని ఏపీ ప్రభుత్వాన్ని నిలదీశారు.

జర్మనీ సంస్థ సీమెన్స్ కు వైసీపీ ప్రభుత్వం లేఖ రాసిందా? ఒకవేళ సీమెన్స్ కు లేఖ రాస్తే సమాధానమిచ్చింది ఎవరు? అని ప్రశ్నించారు. నాడు, గ్రాంట్ ఇన్ కైండ్ పేరుతో రాయితీ ఇస్తున్నట్టు సీమెన్స్ తెలిపిందని పయ్యావుల వెల్లడించారు. పదాల వాడుకలో తప్పిదాన్ని చూపించి అవినీతి అంటారా? అంటూ మండిపడ్డారు. సాధారణంగా జరిగే ప్రక్రియలో సంతకాలను కూడా తప్పిదం అంటారా? అంటూ వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.

స్కిల్ ప్రాజెక్టు అద్భుతమని ఐఏఎస్ అధికారులు సునీత, పీవీ రమేశ్ నోట్ ఫైళ్లు రాశారని స్పష్టం చేశారు. చంద్రబాబు తప్పు చేశారని ఒక్క ఆధారం చూపలేక ఏపీ ప్రభుత్వం దిక్కుతోచని స్థితిలో పడిపోయిందని ఆయన పేర్కొన్నారు.

టీడీపీ అధినేత చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలై రోడ్డు మార్గంలో ఉండవల్లి చేరుకునే సరికి 14 గంటల సమయం పట్టింది. దారిపొడవునా, అడుగడుగునా ఆయనకు జననీరాజనం లభించిందని టీడీపీ వర్గాలు వెల్లడించాయి. చంద్రబాబు రాకకోసం ఎదురుచూస్తే ప్రజలు రోడ్ల పక్కన పడుకున్న దృశ్యాలు కూడా కనిపించాయి. అయితే, జైలు నుంచి విడుదలయ్యాక చంద్రబాబు కోర్టు నిబంధనలు ఉల్లంఘించారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.



ఈ నేపథ్యంలో, టీడీపీ సీనియర్ నేత పయ్యావుల కేశవ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై ధ్వజమెత్తారు. "రెండు గంటల ప్రయాణానికి 14 గంటలు ఎందుకు పట్టిందని సజ్జల రామకృష్ణారెడ్డి అంటున్నారు. చంద్రబాబు ప్రయాణానికి 14 గంటలు ఎందుకు పట్టిందో, ఆ 14 గంటలు రోడ్డుపై ఏం జరిగిందో ఈపాటికి మీ నిఘా వర్గాలు చెప్పి ఉండాలి కదా సజ్జల రామకృష్ణారెడ్డి గారూ! అవి విన్నాక గుండె గుభేల్మమనే పరిస్థితులు ఉంటాయి కదా! ఇంకా విశ్వాసం, నమ్మకం వంటివి సన్నగిల్లి ఉంటాయి కదా ఈపాటికి! ఏం జరిగింది, జన సునామీ ఎలా వచ్చింది, ప్రజాభిమానం ఎలా కట్టలు తెంచుకుని రోడ్లపైకి వచ్చిన విషయం తెలిసుంటుంది కదా! కళ్ల ముందు కనిపించి ఉంటుంది కదా...! మధ్యాహ్నమో, సాయంత్రమో కాదు... అర్ధరాత్రి, తెల్లవారుజామున... ఇలా ఏ సమయంలో చూసినా వేల మంది జనం, అడుగడుగునా జనం... అన్ని వయసుల వారు, 10 ఏళ్ల నుంచి 70 ఏళ్ల వయసు వారు... పిల్లల నుంచి వృద్ధుల వరకు, మహిళలు, రైతులు, కార్మికులు, అన్ని వర్గాల వారు పోటెత్తారు. ఈపాటికి మీకు నిఘా వర్గాల వారు సగానికి సగం తగ్గించి చెప్పినా, మీరు సగమే చూడాలనుకున్నా, అందులో పావు వంతు చాలు మీ గుండెలు జారడానికి! ప్రజాభిమానం కట్టలు తెంచుకుంటే ఎలా ఉంటుందో చూడడం నా 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇదే మొదటిసారి. ఆ 14 గంటల ప్రయాణంలో నేను కళ్లారా చూశాను. అడుగడుగునా నిరాజనాలు పలికారు... ఉన్నారు కదా మీ పోలీసులు, వాళ్లు చెప్పుంటారు కదా! ఎక్కడన్నా మా వాహనం ఒక్క నిమిషం ఆపామా? మీటింగులు చెప్పారా? చంద్రబాబునాయుడు కారు దిగాడా?... లేదే!

వాహనం ముందుకు సాగలేనంత జనం! జనం అడుగడుగునా అడ్డుపడ్డారు. గంటకు 20 కిమీ వేగంతో కూడా వెళ్లలేని పరిస్థితి! ఇదంతా నేను ప్రత్యక్షంగా చూశాను. చరిత్రలో ఇలా ఎప్పుడూ జరగలేదు. ఇంతటి ప్రజాభిమానం ఎందుకు వెల్లువెత్తిందో తెలుసా... చంద్రబాబుపై నమ్మకం... ఈ తప్పు ఆయన చెయ్యలేదు అని నమ్మకం... మా కోసం పనిచేసిన వ్యక్తి అని నమ్మకం... ఈయన ద్వారా మేం లబ్ది పొందాము అన్న నమ్మకం... చంద్రబాబు పట్ల కృతజ్ఞత ప్రదర్శిస్తూ, చంద్రబాబు కోసం నేనున్నాను అంటూ ఎవరికివారే రోడ్డెక్కిన పరిస్థితి!

మన రాష్ట్రంలో, మన దేశంలోనే కాదు, 70 దేశాల్లో చంద్రబాబుకు మద్దతు కార్యక్రమం కొనసాగింది. ఏ రాజకీయ పార్టీ అయినా 14 గంటల పాటు ఓ కార్యక్రమాన్ని నిర్వహించగలదా? ప్రజలు రోడ్లపై పడుకుని, చంద్రబాబు వాహనం రాగానే పరిగెత్తుకుని వెళ్లి అభిమానం కురిపించిన సంఘటనలు చూశామా? ఈ సందర్భంగా టీడీపీ తరఫున వారందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నాను. నిజంగా ఇది ఒక అద్భుతం. ఇన్నాళ్లు ఇంతటి అభిమానం ఏమైంది అని అంటే... వాళ్ల గుండెల్లో గూడుకట్టుకున్న అభిమానం మీరు చేసిన అరాచకంతో బయటికి వచ్చింది. అన్యాయంగా ఆయనను జైల్లో పెట్టారన్న ఆవేదన, ఆక్రోశంతోటి జనం రోడ్డెక్కిన పరిస్థితి వచ్చింది" అంటూ పయ్యావుల వివరించారు.

## రాష్ట్ర అప్పులపై ఆందోళన వద్దు

-మొదటి పేజి తరువాయి



సంక్షేమ పథకాలు ఆగలేదని తెలిపారు. 'స్కిల్ స్కామ్ జీఎస్టీ వల్ల బయట పడింది. 2018లోనే ఏపీ రాష్ట్రానికి విచారణ చెయ్యమని లేఖ రాశారు. జీఎస్టీ, సెబీ, ఈడీ విచారణ చేసిన స్కామ్ ఇది. 2017 నుంచి ఈ కేసులో విచారణ జరుగుతోంది. అలాంటి కేసులో సీఐడీ విచారణ చెయ్యకూడదా..? సిమెన్స్ సంస్థలు ఉన్నాయని చెప్తున్నారు. అసలు వాళ్ళు ఇచ్చిన ట్రైనింగ్ ఏంటో తెలుసా..? 5 రోజుల?ల్లో ట్రైనింగ్ సాధ్యమా..? దానిని ట్రైనింగ్ అంటారా..? డెమో చూపించి దాన్నే ట్రైనింగ్ అని కోట్లు కొల్లగొట్టారు..? మా హయాంలో 3 నెలల, 5 నెలలు, 4 నెలలు పాటు ట్రైనింగ్ ఇస్తున్నాం. రూ. 370 కోట్లకి డిజైన్ టెక్ ఈరోజుకి ఎంత ఖర్చయ్యిందో బిల్లే ఇవ్వలేదు. సీమన్స్ కంపెనీ అసలు ఈ గ్రాంట్ ఇన్ కైండ్ అన్న పద్ధతే లేదు అని చెప్పింది. అనంతపురం జేఎన్టీయూ సెంటర్‌లో లెక్కేస్తే 8 కోట్లు పరికరాలు ఉన్నాయి. ఎంత చూసిన ఈ స్కామ్‌లో 250 కోట్లు లెక్కలు దొరకడం లేదు. పయ్యావుల కేశవ్ కోర్టు తేల్చేంత వరకు ఓపిక పట్టాలి. కోర్టుకి ఆధారాలు చూపించామో లేదో వీళ్లకు తెలుసా..? విచారణలో సేకరించిన ఆధారాలు ఎప్పుడు ఎవరికి ఇవ్వాలో వారికి ఇస్తారు' అని పేర్కొన్నారు.

## జైత్రయాత్రలా సామాజిక సాధికార యాత్ర

-మొదటి పేజి తరువాయి



యాత్రపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. ఎలాంటి అవినీతి లేకుండా పథకాలు అందుతున్నాయన్నారు. గత ప్రభుత్వం హయాంలో జరిగినట్లు అవినీతి ఈ ప్రభుత్వంలో జరగలేదన్నారు. చంద్రబాబు నిజాయితీ పరుడయితే ఎందుకు జైలులో ఉంటారు.. కన్ను బాగోలేదని బెయిల్ ఇచ్చారు.. మళ్లీ నాలుగు వారాల తరువాత మళ్ళీ జైలుకు రమ్మనారు" అని మంత్రి పేర్కొన్నారు

**ఇది బడుగు బలహీనర్గాల ప్రభుత్వం: రాజన్న దొర**

డిప్యూటీ సీఎం రాజన్న దొర మాట్లాడుతూ, మా ప్రభుత్వం బడుగు బలహీనర్గాల ప్రభుత్వం.. ఇచ్చిన హామీలను 98 శాతానికి పైగా సీఎం జగన్ అమలు చేశారు.. హామీలు ద్వారా బడుగు బలహీనర్గాలు ఎక్కువ లబ్ది పొందారని మంత్రి అన్నారు.

**ఎన్నికల ఫలితమే సమాధానం చెబుతుంది: ముత్యాల నాయుడు**

డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు మాట్లాడుతూ, తనపై ఆరోపణలు చేయడం ప్రతిపక్షాలకు అలవాటుగా మారిందని, ఆరోపణ చేసిన ప్రతిసారి ఎక్కువ మెజార్టీతో గెలుస్తున్నానన్నారు. "నా పనితనానికి వచ్చే ఎన్నికల ఫలితమే సమాధానం చెబుతుంది. సభకు వచ్చి జనాలను చూస్తే మాడుగుల్లో ఎలాంటి అభివృద్ధి జరిగిందో తెలుస్తుందని ముత్యాల నాయుడు అన్నారు.

## మామను సజీవంగా తగలబెట్టేందుకు ప్రయత్నించిన కోడలు..

**బెడ్ పై నిద్రిస్తున్న వృద్ధుడి పైకి కాలుతున్న పేపర్ ను విసిరేసిన వైనం**

**వెంటనే అప్రమత్తమై మంటలు ఆర్పిన మహిళ భర్త**

**తన తండ్రిని చంపాలని భార్య ప్రయత్నిస్తోందని ఆవేదన**

**భార్య నిర్వాకాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన భర్త**



బెడ్ పై నిద్రిస్తున్న ఓ వృద్ధుడిపైకి కాలుతున్న పేపర్ ను విసిరేసిందో మహిళ.. బెడ్ పైన బట్టలకు మంటలు అంటుకుని ఆ వృద్ధుడు చనిపోవాలనే ఉద్దేశంతో ఈ పని చేసిందని ఆమె భర్త ఆరోపిస్తున్నాడు. భార్య నిర్వాకాన్ని మొత్తం వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు కూడా స్పందిస్తున్నారు. మంచానికి పరిమితమైన వృద్ధుడిపై ఈ దాష్టీకం ఏంటని తీవ్రంగా మండిపడుతున్నారు. వీడియోలోని వివరాల ఆధారంగా.. సదరు మహిళ ఆ వృద్ధుడి కోడలు అని తెలుస్తోంది. ఏంజరిగిందో ఏమో కానీ మామ గదికి నిప్పంటించి చంపేయాలని కోడలు ప్రయత్నించింది. ఓ పేపర్ కు నిప్పంటించి, కాలుతున్న ఆ పేపర్ ను మామ బెడ్ పై పడేసింది. బట్టలకు నిప్పంటుకుని మంటలు ఎగసిపడితే అందులో పడి మామ చనిపోతాడనే ఉద్దేశంతో చేసినట్లుంది. అప్పటికే జరుగుతున్న గొడవను ఫోన్ లో రికార్డు చేస్తున్న ఆమె భర్త వెంటనే స్పందించాడు. బెడ్ కు మంటలు అంటుకోకుండా పేపర్ ను కిందకు తోసేశాడు. తన తండ్రిని చంపేయాలని తన భార్య ప్రయత్నిస్తోందని అన్నాడు. ఈ హడావిడికి నిద్రలో నుంచి మేల్కొన్న వృద్ధుడు.. తన బెడ్ పై మంటలు చూసి షాక్ కు లోనయ్యాడు. అయితే, ఈ ఘటన ఎప్పుడు, ఎక్కడ జరిగిందనే విషయం తెలియరాలేదు.

## అన్యమత గుర్తు ఉన్న చెయిన్‌తో గొల్లమండపం ఎక్కిన మంత్రి రోజా వ్యక్తిగత ఫొటోగ్రాఫర్ స్టెయిన్

**ఈ ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకున్న రోజా**

**తిరుమలలో అన్యమత గుర్తులపై నిషేధం**

**ఆలయం ఎదురుగా ఉన్న గొల్లమండపంలో గుర్తు ప్రదర్శన**

**రోజా తిరుమల వచ్చిన ప్రతిసారీ పవిత్రతకు భంగం వాటిల్లుతోందంటున్న భక్తులు**



ఏపీ మంత్రి రోజా మరోమారు వివాదంలో చిక్కుకున్నారు. ఆమె వ్యక్తిగత ఫొటోగ్రాఫర్ అన్యమత గుర్తులు ఉన్న గొలుసులతో తిరుమల వద్ద గొల్లమండపం ఎక్కడం వివాదాస్పదమైంది. ఈ ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో మంత్రి రోజా శ్రీవారిని దర్శించుకున్నారు. ఆమె వెంట వ్యక్తిగత ఫొటోగ్రాఫర్ స్టెయిన్ కూడా ఉన్నాడు. తిరుమలలో అన్యమత గుర్తులపై నిషేధం ఉంది. అలిపిరి టోల్‌గేట్ వద్దే భక్తులను తనిఖీ చేసి కొండపైకి పంపుతారు. అయితే, స్టెయిన్ మాత్రం నేరుగా అన్యమత గుర్తు ఉన్న చెయిన్ ధరించి తిరుమల వచ్చాడు. ఆలయం ఎదురుగా ఉన్న గొల్లమండపం వద్ద గుర్తును ప్రదర్శన చేశాడు. ఇది చూసిన భక్తులు విస్తుపోయారు. రోజా తిరుమల వచ్చిన ప్రతిసారి వెంట స్టెయిన్ కూడా ఉంటాడని, ఈ లెక్కన చూస్తే ప్రతిసారీ తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లుతున్నట్టేనని భక్తులు ఆందోళన వ్యక్తం చేశారు.

# ఇజ్రాయెల్-పాలస్తీనా.. మనమెటు?

ముస్లిం వ్యతిరేక, మైనారిటీ వ్యతిరేకత బిజెపి విధానంతో భారత దేశంలో ఇజ్రాయెల్‌కు మద్దతు పెరుగుతోంది. 'భారతీయులు ఎంతగా మారిపోయారు!'అని పాలస్తీనా రచయిత్రి సుశాన్ అబుల్ హవా ప్రముఖ పాత్రికేయుడు రాజ్‌దీప్ సర్‌దేశాయ్‌తో అన్నారు. 'వలసవాద ఇజ్రాయెల్ అనుసరించే తీవ్రహింసతో చితికిపోతున్న గాజా ప్రజల దుస్థితిని అర్థం చేసుకోవడంలో వలసవాద క్రూరత్వ అనుభవాలున్న భారత ప్రజలు విఫలమయ్యారు' అని ఆమె వ్యాఖ్యానించారు. 'వలస వచ్చి, ఇక్కడ తిష్టవేసి, గాజా ప్రజలను నిర్మూలించడానికి కంకణం కట్టుకున్న ఇజ్రాయెల్ విజయాన్ని భారతీయులు ఎలా కోరుకుంటారు?' అని ఆమె ప్రశ్నించారు.భారత దేశంలో గతానికి భిన్నంగా ఇటీవల జరిగిన అనేక మార్పులకు ఎన్నో కారణాలున్నాయి. బ్రిటిష్ వలస వాదాన్ని మర్చిపోయి, అంతకు పూర్వపు మొఘల్ ముస్లిం పాలనే నిజమైన వలస వాదమనే భావన పెరగడం ఈ మార్పునకు ఒక కారణం. భారత దేశంలో హిందూవులు అధిక సంఖ్యాకులన్న విషయం ప్రపంచమంతా వ్యాపింప చేశారు. అందువల్ల పాలస్తీనాకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేసే యుద్ధానికి భారత దేశంలో విస్తృతమైన మద్దతు తీసుకు రాగలిగారు. పురాతనమైన జాతి నివసించే ఈ ప్రాంతంలో యుద్ధం ముగియాలని సామాజిక మాధ్యమాల్లో చాలా మంది కోరుతున్నారు. గాజా లో ప్రజలను నిర్మూలించాలని హిందీలో అనేక మంది పోస్టులు పెట్టారు. ఇజ్రాయెల్ ఆధీనంలో మహిళలు, పిల్లలు సహా అయిదు వేల మంది పాలస్తీనియన్లు ఉన్నారు. దీనికి ప్రతిగా ఇజ్రాయిల్‌పై హమాస్ బాంబు దాడి చేసి 1,300 మందిని చంపేసి, 200 మంది ఇజ్రాయిల్ వాసులను బందీలుగా పట్టుకుంది. ఇజ్రాయెల్ ప్రతి దాడి చేశాక భారత పత్రికా రంగంలో కొంత సంతోషం పెల్లుబికిందన్న మాట అతిశయోక్తి కావచ్చుకానీ, ఇందులో కొంత వాస్తవం లేకపోలేదు. ఇజ్రాయెల్ పట్ల పక్షపాత ధోరణిలో ఉన్న పశ్చిమ దేశాలకు భారత పత్రికా రంగం ఏమాత్రం భిన్నంగా లేదన్నది సుస్పష్టం. హమాస్ దాడి తరువాత ఇజ్రాయెల్ ప్రతిస్పందనను అధిక భాగం పత్రికలు, వార్తా చానెళ్ళు ప్రచారం చేశాయి. ఇజ్రాయెల్‌లో మహిళలు, పిల్లలు చనిపోవడం వారికి ఆగ్రహం తెప్పించింది. గాజాలో పిల్లలను విచక్షణా రహితంగా ఇజ్రాయిల్ దాడుల్లో చంపడం గురించి స్పందిస్తూ, పౌరుల మధ్యే 'హమాస్' ఉండడం వల్ల ఇలా జరిగిందని అవి సరిపెట్టుకున్నాయి. గాజాలో పౌరులను చంపడాన్ని సమర్థించకుండా, వారి మద్దతు లేకుండా హమాస్ నిలబడదని సన్నాయి నొక్కులు నొక్కుతున్నాయి. హమాస్‌కు వ్యతిరేకంగా గాజా పౌరులు తిరుగుబాటు చేయకపోతే వారికి ఇబ్బంది ఏర్పడుతుందని హితవు పలుకుతున్నాయి. అసలు వాస్తవాన్ని వదిలేసి ఇజ్రాయెల్ నుంచి ఎలాంటి కవ్వింపు లేకుండానే హమాస్ దాడి చేసిందని పశ్చిమ దేశాల పత్రికా రంగంతో పాటు రాజకీయనాయకులు కూడా ఆరోపించారు. ఇజ్రాయెల్ భద్రతా దళాలే కాకుండా, ఇజ్రాయెల్‌కు వలస వచ్చి అక్కడ స్థిరపడిన వారికి ఆయుధాలు ఇచ్చి పాలస్తీనియన్లపై దాడి చేసి, వారిని చంపడమే కాకుండా వారి ఇళ్ళను దోచుకోవడం రోజూ చూస్తున్నాం. ఇజ్రాయెల్‌కు చెందిన యూదు జాతీయుడు, సీనియర్ జర్నలిస్టు అమిరా హాస్ మాట్లాడుతూ ఇది నిజాయితీ లేని చర్యని తప్పుపట్టారు. ఈ అక్టోబర్ 7వ తేదీన హమాస్ దాడితోనే ఈ వివాదాల చరిత్ర మొదలవ్వలేదని అంటారు. పాలస్తీనాలోని గాజాలో, వెస్ట్‌బ్యాంక్, జెరూసలేంలలో కూడా ఇజ్రాయెల్ అనూహ్యమైన అరాచకాలకు పాల్పడకపోతే హమాస్ దాడి జరిగేది కాదంటారామె. గాజాను పూర్తిగా విధ్వంసం చేయడం ద్వారా ఈ పోరాటానికి ముగింపు పలకాలని భారత పత్రికారంగం కోరుతోంది. భారత ప్రధానిగా కూడా ఉన్న భారత పత్రికల చీఫ్ ఎడిటర్ వ్యక్తం చేసిన తొలి స్పందనతో ఇదంతా జరుగుతోంది. 'ఇజ్రాయిల్ పైన టెర్రరిస్టు దాడి చేయడంతో తీవ్రంగా కలత చెందాను' అని నరేంద్ర మోడీ వెంటనే ట్వీట్ చేశారు. 'ఈ కష్ట సమయంలో మా ఆలోచనలు, ప్రార్థనలు అమాయక బాధితులతో, వారి కుటుంబాలతోనే ఉంటాయి. ఈ కష్టకాలంలో ఇజ్రాయెల్‌కు సంఘీభావంగా నిలుస్తాం' అని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. నరేంద్ర మోడీ మాటలను భారత పత్రికారంగం ప్రేవ్న కట్టి, తీవ్రవాదానికి వ్యతిరేకంగా మోడీ రంగ ప్రవేశం చేశారని ప్రచారం మొదలు పెట్టింది. మన ప్రధాని మాటలతో హమాస్‌కు భయం పట్టుకుందని కూడా పేర్కొంది. స్వాతంత్ర్యానంతరం నుంచి ఇజ్రాయెల్‌తో ప్రదర్శిస్తూ వస్తున్న విధానానికి గౌరవం తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని మరి కొన్ని పత్రికలు కీర్తించాయి. హమాస్ దాడితో విచారం వ్యక్తం చేసిన భారత దేశం సంయమనం పాటించాలని, గాజాలో అమాయకులపై దాడి చేయవద్దని ఇజ్రాయెల్‌ను కోరింది. ఇజ్రాయెల్ దాడి చేసిన అయిదు రోజుల తరువాతనే పాలస్తీనా సార్వభౌమాధికారం తరపున నిలబడుతున్నట్టు భారత్ తన అధికారిక అభిప్రాయాన్ని సరిచేసుకుంది. గాజాపైన ఇజ్రాయెల్ దాడి చేసిన పజ్జెనిమిది రోజుల తరువాత కూడా కాల్పుల విరమణకు భారత దేశం పిలుపివ్వలేదు. ఈ యుద్ధానికి ముగింపు పలకాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరలేదు. దీన్ని బట్టి మనకు అర్థముతున్నది ఏమిటంటే, గాజాలో పౌరులపైన జాతి వివక్షతో దాడి చేయడాన్ని భారత దేశం అనుమతించినట్టయిందన్న సందేశం సూచిస్తోంది. వచ్చే నెలలో జరిగే అయిదు రాష్ట్రాల ఎన్నికలపై ఇజ్రాయెల్ 'యుద్ధం' ప్రభావం పడిందని చండీగఢ్‌కు చెందిన ఒక జర్నలిస్టు మిత్రుడు ఒకరు నాతో అన్నాడు. అతని ఆందోళన కొట్టిపారేసేది కాదు. పెద్ద పత్రికలు, చానెళ్ళను గమనించినట్టయితే అవి బిజెపికి కంఠస్వరంలా పని చేస్తున్నాయి. తీవ్రవాదం అనేది ముస్లింలను ద్వేషించడానికే ఉపయోగపడుతోంది. గాజాను ఇజ్రాయెల్ స్వాధీనం చేసుకునే విధంగా ఇస్లామిక్ దేశాలలో పాలస్తీనా ప్రజలు నివసించడానికి సదుపాయాలు కల్పించాలని అవి సూచిస్తున్నాయి. భారతీయ ముస్లింలను పాకిస్థాన్‌కు తరిమి వేయాలనే విధంగా ఈ సూచన ఉంది. పశ్చిమ ఆసియాలో జరుగుతున్న ఘర్షణను తమకు అనుకూలంగా ఉపయోగించుకోవడమే కాకుండా, ముస్లింలను పిశాచాల్లాగా చూపించడం మొదలుపెట్టారు. పాలస్తీనా 'తీవ్రవాదం' ఫలితంగానే ఇందిరా గాంధీ విధానాలు కానీ, కాంగ్రెస్ పార్టీ విధానాలు కానీ రూపొందాయని బిజెపి ప్రచార సెల్ ఇప్పటికే ప్రచారం మొదలుపెట్టింది. హమాస్ దాడి తరువాత మోడీ అభిప్రాయానికి భిన్నంగా కాంగ్రెస్ అభిప్రాయం వ్యక్తం చేసింది. హమాస్ దాడిని ఖండించడమే కాకుండా వెంటనే కాల్పుల విరమణకు పిలుపునిచ్చింది. 'కాల్పుల విరమణ పాటించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమి (సిడబ్ల్యుసి) కోరుతోంది. ప్రస్తుత పరిస్థితికి కారణమైన అత్యవసర సమస్యలతో పాటు, దీర్ఘకాలిక సమస్యలను కూడా చర్చించడానికి సంప్రదింపులు జరపాలి' అని ప్రకటించింది. పాలస్తీనా వాసుల స్వాతంత్ర్యం గురించి మాట్లాడాలని మాత్రం కాంగ్రెస్ భావించలేదు. కాంగ్రెస్ పార్టీ విధానం పాకిస్థాన్ విధానంలా ఉందని అసోం ముఖ్యమంత్రి హిమాం త్ బిశ్వాన్ శర్మ వ్యాఖ్యానించారు. పాలస్తీనా ప్రజల హక్కుల గురించి, వారి భూమి గురించి, వారి వనరుల గురించి మాట్లాడిన శరద్ పవార్ తన కుమార్తె సుప్రియ సులెను హమాస్ తరపున పోరాడడానికి పంపించాలని వ్యంగ్యం గా వ్యాఖ్యానించడమే కాకుండా, భారత ప్రధాన మంత్రులంతా పాలస్తీనాకు మద్దతుగా నిలిచారని అన్నారు. మరొక బిజెపి నాయకుడు పీయూష్ గోయల్ మాట్లాడుతూ 'భారత దేశంపై తీవ్రవాదుల దాడి చేసిన వారిని ఢిల్లీలోని బట్లాహౌస్ వద్ద ఎన్‌కౌంటర్‌లో చంపేయడం పట్ల శరద్ పవార్ కన్నీరుకారుస్తున్నారు. ఆ ప్రభుత్వం లాగానే ఆయన కూడా వ్యవహరిస్తున్నారు' అన్నారు. పాలస్తీనాను సమర్థించడమంటే తీవ్రవాదాన్ని సమర్థించడమే అవుతోంది. భారత దేశంలో పాలస్తీనాను సమర్థిస్తే జైలు పాలు కావచ్చు.పాలస్తీనాపైన నిరసన తెలపడానికి ప్రభుత్వం అనుమతించడం లేదు. బిజెపి చేపట్టిన ముస్లిం వ్యతిరేక, మైనారిటీ వ్యతిరేక విధానం పెరగడం వల్ల భారత దేశంలో ఇజ్రాయెల్‌కు మద్దతు పెరుగుతోంది. అలాగే ఇజ్రాయెల్‌లో యూదులు ప్రథమ శ్రేణిపౌరులు కాగా,మిగతా వారు రెండవ శ్రేణి పౌరులనే ఆలోచన బిజెపిని బాగా ఆకట్టుకుంది. భారతదేశంలో హిందువులను ప్రథమ శ్రేణి పౌరులుగా భావించాలనేది వారి ఆలోచన. ఇజ్రాయెల్ లాగా భారత దేశం కూడా అధిక సంఖ్యాకుల ప్రజాస్వామ్యం కావాలని వారి కోరిక. ఇజ్రాయెల్‌లో యూదులకంటే పాలస్తీనా ప్రజలు తక్కువ అనే భావనను వారు పంచుకుంటున్నారు.

# జర్నలిస్టులకు ఆదర్శం




వయోధిక పాత్రికేయులు, వయోధిక పాత్రికేయ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, జి. ఎస్. (గోవర్ధన సుందర) వరదాచారి నిబద్ధత కలిగిన జర్నలిస్టు, ఎందరో గ్రామీణ జర్నలిస్టులకు మార్గ నిర్దేశనం చేశారు. చాలా మంది జర్నలిస్టులకు దిక్కూ, దిక్సూచి. వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్, హౌసింగ్ సొసైటీ , ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ తో పాటు తెలుగు యూని వర్సిటీలో కూడా తన సేవలను అందించారు. జి.ఎస్. వరదాచారి సీనియర్ తెలుగు భాషా సినీ విమర్శకుడు, పాత్రికే యులు.1988లో పదవీ విరమణ చేసే వరకు ఆంధ్రభూమి పత్రికకు సహ సంపాదకుడిగా ఉన్నారు. వరదాచారి 1932, అక్టోబరు 24న నిజామాబాదు జిల్లాలోని ఆర్మూరులో జన్మించారు. నిజాం పాలనలో బాల్యమంతా గడిపిన వరదాచారి, ఉస్మానియా విశ్వ విద్యాలయంలో డిగ్రీ, పి.జి. డిప్లమా ఇన్ జర్నలిజం చదివారు. తరువాత కొంతకాలం 'ది హిందూ' పత్రికలో ఇంటర్న్‌షిప్ చేశారు.


'కృష్ణా పత్రిక'ను తొలిసారిగా చదివిన వరదాచారి ఆ పత్రికకు పాఠకులుగా మారి, 1948లో ఆంధ్ర జనత పత్రికతో తన జర్నలిజం వృత్తిని ప్రారంభించారు. జర్నలిజం డిగ్రీతో ప్రవేశించిన అతికొద్ది మంది జర్నలిస్టులలో వరదాచారి ఒకరు. నాన్ ముల్కీ సంఘటనలు, ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత జరిగిన చరిత్రకు ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వరదాచారి రాసిన సంపాదక లేఖగా పంపిన 'స్వతంత్ర' అనే రచనను పత్రిక వ్యాసం రూపంలో ప్రచురించింది. అదే ఆయన తొలివ్యాసం. ఆంధ్రభూమి, ఈనాడు పత్రికల్లో జర్నలిస్టుగా పని చేశారు. తెలుగు భాషోద్యమ సమాఖ్య ఉపాధ్యక్షుడిగా ప్రభుత్వంలో తెలుగు భాష వినియోగం కోసం పోరాడారు. తెలుగు విశ్వ విద్యాలయంలో జర్నలిజం విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాత్రికేయ రంగంలో తెలుగు విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు.

పత్రకార్ శిరోమణి బిరుదు (మొట్ట మొదటి హిందీ పత్రిక ఉదంత మార్తాండ్ 150వ వార్షికోత్సవం సందర్భంగా 1976, నవంబరు 26న కోల్‌కతాలో జరిగిన సర్వ భాష పత్రకార్ సమ్మేళనంలో), దాసరి గోల్డ్ మెడల్ ఉత్తమ ఫిల్మ్ జర్నలిస్ట్, (1986), పత్రికా రచనాచార్య బిరుదు (అక్టోబర్ 24, 1992న షష్టిపూర్తి కార్యక్రమంలో కిన్నెర సంస్థ), తెలుగు విశ్వవిద్యాలయం జర్నలిజంలో ప్రతిభా పురస్కారం (1999), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఉత్తమ జర్నలిస్ట్‌గా విఆర్ నార్ల జీవన సాఫల్య పురస్కారం - 2005, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఉగాది పురస్కారం (2006), తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ పురస్కారం (26 ఫిబ్రవరి 2007) అందుకున్నారు.

1956 జూన్ నుండి - 1961 మార్చి వరకు ఆంధ్ర జనత పత్రికలో అసిస్టెంట్ ఎడిటర్ గా, 1961నుండి 1982 వరకు ఆంధ్రభూమి దినపత్రికలో... న్యూస్ ఎడిటర్ గా విశ్రాంతులు (చాలాకాలం 'ఆయనే ఆంధ్రభూమి, ఆంధ్రభూమే ఆయన' అనే పేరు ఉండేది), 1983 నవంబర్ 21నుండి 1988 డిసెంబర్ 26 వరకు ఈనాడు దినపత్రిక ఉప సంపాదకులుగా,1963-64 జర్నలిస్టుల సహకార గృహ నిర్మాణ సంఘం అధ్యక్షుడుగా, 1964-1966 ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూని యన్ ప్రధాన కార్యదర్శిగా, 1980-1981 అధ్యక్షులుగా, 1980-81 ప్రెస్ క్లబ్ స్థాపక కార్యదర్శిగా, 1975-78 ఎ.పి. సినీగోయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, 1977 నుంచి. జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా, రచన జర్నలిజం కళాశాల నిర్వహణ మండలి సభ్యత్వం కలిగి, 23 డిసెంబర్ 1988 డిసెంబర్ 23 నుండి సుదీర్ఘ కాలం తెలుగు విశ్వ విద్యాలయంలో జర్నలిజంలో విజిటింగ్ ప్రొఫెసర్ గా పని చేశారు. రాష్ట్ర ప్రభుత్వ చలన చిత్ర సబ్సిడీ కమిటీ ఉన్నంత కాలం (1976-78) సభ్యత్వం,. జాతీయ చలన చిత్రాభివృద్ధి సంస్థ వారి స్క్రిప్టు కమిటీ సభ్యత్వం, తెలుగు అకాడమీ వారి పరిపాలనా న్యాయ పదకోశం - సలహా సంఘ సభ్యత్వం - 1981 రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సాంస్కృతిక వ్యవహారాల రాష్ట్ర సలహా మండలి సభ్యత్వం 1981. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ సభ్యత్వం - 1999-2001 నందీ చలన చిత్రాల అవార్డుల కమిటీ సభ్యత్వం కలిగి ఉన్నారు. ఇలాగేనా రాయడం, దిద్దుబాటు , నార్ల వెంకటేశ్వరరావు , మన పాత్రికేయ వెలుగులు, జ్ఞాపకాల వరద, నూరేళ్ళ పత్రికా రచన, తెలుగు పత్రికల పుట్టుక ... తదితర రచనలతో పాటు జర్నలిజం కోర్సు పుస్తకాలు కూడా రాశారు. ఇందిరాగాంధీ ఓపెన్ యూనివర్సిటీ పి.జి.డిప్లొమా విద్యార్థుల కోసం భారత రాజ్యాంగం- డా. బి.ఆర్. అంబేద్కర్, పాఠ్యాంశం, సార్వత్రిక విశ్వ విద్యాలయం వారికోసం పత్రికా చట్టాలు పాఠ్యాంశం రాశారు. అనేక పుస్తకాలకు సంపాదక మండలి సభ్యులుగా (పత్రికా పదకోశం) ఉన్నారు. రేడియో టీవీలలో అనేక ప్రసంగాలు, చర్చా గోష్ఠులు, తదితర కార్యక్రమాలతో బాటు పొలికేక, ప్రజాతంత్ర, తరుణ, కిరీటి వంటి తెలుగు పత్రికలలో, స్కైలైన్ ఇంగ్లీషు దిన పత్రికలో సినిమా శీర్షిక నిర్వహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం, తిరుపతి మహిళా విశ్వ విద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయం, జర్నలిజం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యత్వం కలిగి ఉన్నారు.

నిజాన్ని నిర్భయంగా చెప్పటం ఆయన నైజం. తెలుగు దినపత్రికల్లో వస్తున్న భాషా దోషాలను, సంపాదకీయాల్లో దొర్లే గుణదోషాలను ఎత్తి చూపే ఒక శీర్షికను దిద్దుబాటు పేరుతో ఎంవిఆర్ శాస్త్రి సంపాదకత్వంలో నిర్వహించగా, ఆయన నాలుకకు పదును ఎక్కువ కాగా, తమ కలానికీ ఉన్న పదును ఎలాంటిదో చూపారు. 2022 నవంబర్ 3న వరదాచారి ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. దివంగత పాత్రికేయ దిగ్గజం వరదాచారికి హర్ష, శ్రీవాత్సవ ఇద్దరు కుమారులు, శుభ, సౌమ్య ఇద్దరు కుమార్తెలు. ధర్మపురి క్షేత్ర వైష్ణవ కుటుంబీకులు సరోజనను వివాహం చేసుకున్న వరదాచారి, తన కుమారునికి మళ్ళీ అదే కుటుంబ సంబంధం అమ్మాయిని కోడలుగా చేసుకోవడం ద్వారా క్షేత్రంతో విడదీయని సంబంధ బాంధవ్యాలు ఏర్పడ్డాయి. అలా సీనియర్ జర్నలిస్ట్ రామచంద్ర మూర్తి ద్వారా వరదాచారిని కలుసుకునే భాగ్యం పురాకృత సుకృతంగా నేను భావిస్తాను.

# తెలుగువారికి బృహత్సంహితలు...



పానుగంటి ప్రతిభ అనన్యం. ప్రజ్ఞ బహుముఖీనం, నాటకకర్తగా, వ్యాసరచయితగా ఆయన పేరు సుస్థిరం. ప్రక్రియ ఏదైనా ఆయన రచనలకు హాస్యం ఆలంబనం. పదాలు గుప్పించడంలోను, ఒకమాటకు పది మాటలు వాడి వ్యంగ్యాన్ని, వర్ణనను, హాస్యాన్ని రంగరించడంలోను ఆయనకు ఆయనే సాటి. సాక్షి వ్యాసాల శైలి వరద గోదావరిలాగా ఝరీవేగంతో పరుగులెట్టేది. కొందరు ఆయనను "ఆంధ్రా అడిసన్" అంటారు. మరికొందరు ఆయనను "ఆంధ్రా షేక్స్పియర్" అంటారు. గ్రాంథిక భాషలో సామాజిక రుగ్మతలను ఎండగడుతూ ఆయన రాసిన సాక్షి వ్యాసాలు తెలుగు సాహితీ వినీలాకాశంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించు కున్నాయి. ఆయన రాసిన నాటకాలు కూడా ఆనాటి సాహితీ అభిమానుల ఆదరణను పొందాయి. " పాను గంటి సాక్షి వ్యాసాలు చదవడం మాననంటి.. ఎంచేతనంటే వాటిలో పేను లాంటి భావానికాయన ఏను గంటి రూపాన్నియ్యడం నేనుగంటి" అని శ్రీశ్రీ సైతం కొనియాడిన మేటి సాహితీ శిఖరం పానుగంటి.

పానుగంటి లక్ష్మీ నరసింహారావు తెలుగు సాహితీవేత్త. తెలుగు సాహిత్యానికి అనేక అమూల్యా భరణాలు అందించిన నరసింహా రావును పాఠక లోకం 'కవిశేఖరుడ'నీ, 'అభినవ కాళి దాసు' అనీ బిరుదులతో అభినందించింది. నవంబరు 2, 1865వ తేదీన రాజమహేంద్రవరం తాలూకా సీతానగరంలో రత్నమాంబ, వెంకట రమణయ్య దంపతులకు జన్మించారు.1884లో మెట్రిక్యులేషన్, 1886లో ఇంటర్, 1888లో బి.ఎ. పరీక్షలలో ఉత్తీర్ణు లైనారు. పెద్దాపురం హైస్కూలులో ఉపాధ్యాయుడిగా చేరిన పాను గంటి, ఆ రోజుల నుండే తన రచనా వ్యాసంగాన్ని ప్రారంభించారు. అయితే ఉపాధ్యాయుడిగా తన సంపాదన చాలక పోవడంతో తొలుత లక్ష్మీనరసాపురం సంస్థానంలో దివానుగా చేరారు. ఆ తర్వాత ఉర్లాం, అనెగొంది, పిఠాపురం మొదలైన సంస్థానాల్లో కూడా పనిచేశారు. ఆయన లక్ష్మీ పురం జమిందారిణి రావు చెల్లయమ్మ గారి దివానుగా చేరారు. ఆరు సంవత్సరాల తర్వాత అభిప్రాయ భేదాల మూలంగా ఉద్యోగం మాని వేశారు. తరువాత ఉర్లాము సంస్థానం లోను, బళ్ళారి జిల్లాలోని ఆనెగొంది సంస్థానంలోను దివానుగా కొంత కాలం పనిచేశారు. పిఠాపురం మహారాజా శ్రీ సూర్యారావు బహదూరు పానుగంటి రచనల గురించి వినగా, రాజాకు మైనారిటీ తీరగా రాజ్యాధికారం చేపట్టిన తర్వాత పంతులు గారిని 1915-16 మధ్య 'నాటక కవి'గా తమ ఆస్థానంలో నియమించారు. ఆయన కోరికపై అనేక నాటకాలు వ్రాసారు. వాటి నన్నింటిని మహా రాజుగారే అచ్చు వేయించారు.

పానుగంటి వారి రచనలల్లో ప్రముఖ మైనవి సాక్షి వ్యాసాలు. సువర్ణముఖి, ఆంధ్రపత్రిక లలో 1913 నుండి 1933 మధ్యకాలంలో ప్రచురించ బడ్డాయి. వ్యాసాలన్నీ అచ్చమైన గ్రాంథిక భాషలో ఉన్నా, వ్యవహారానికి దగ్గరగా ఉండే శైలితో రాయడం రచయిత ప్రత్యేకత. వినోద ప్రధానశైలిలో రాస్తూ.. ఆనాటి సామాజిక రుగ్మతలను ఎండ గట్టడం ఈ వ్యాసాల ప్రధాన ఉద్దేశం. 1711 - 12 లో స్పెక్టేటర్ అనే ఆంగ్ల పత్రికలో జోసెఫ్ అడ్డిసన్, రిచర్డ్ స్టీల్ వ్రాసిన స్పెక్టేటర్ పేపర్స్ వ్యాసాలతో ప్రేరణ పొందిన పానుగంటి ఈ వ్యాసాలను రాశారంటారు. ఈ వ్యాసాలలో కాలాచార్యుడు, జంఘాల శాస్త్రి, వాణీదాసు, బొర్రయ్య శెట్టి అనే పాత్రల ద్వారా సామాజిక విషయాలపై చర్చలను పెడతారు రచయిత. వారి సంభాషణల ద్వారా పాఠకుడికి అందాల్సిన సందేశాన్ని అందిస్తారు. "సాక్షి వ్యాసాలు" పుస్తకంగా వచ్చాక, అనతికాలం లోనే పానుగంటి వారి పేరు ఆంధ్రదేశంలో మారుమ్రోగి పోయింది. ఆ వ్యాసాలు విశేష పాఠకాదరణ పొందాయి. సాక్షి వ్యాసాల రాసిన తర్వాత పిఠాపురం జమీందరు ప్రేరణతో ఇంకా అనేక రచనలు చేశారు పానుగంటి. సారంగ ధర చరిత్ర, వృద్ధ వివాహము, రాధాకృష్ణ, నర్మదా పురుకుత్సీయము, సరస్వతి, దుష్టప్రధాని, ఆనందనాథ, కల్యాణ రాఘవము, కంఠాభరణము, విజయ రాఘవము, కోకిల, విప్రనారాయణ చరిత్ర, బుద్ధ బోధసుధ, వీరమతి, పూర్ణిమ అందులో ప్రముఖమైనవి. ఆయన రాసిన నాటకాలే పానుగంటి వారి అభినవ కాళిదాసు బిరుదును పొందేలా చేశాయి. తన రచనల వలన తొలినాళ్లలో ఆయన విశేషంగా ధనమార్జించినా, అవసాన దశలో పేదరికానికి, ఋణబాధకు గురవడం గమనార్హం.

సంస్థానం అందించే గౌరవ వేతనంపైనే ఆయన ఆధారపడాల్సి వచ్చింది. "నాకెవరును దానధర్మము చేయనక్కర లేదు. తగ్గింపు ధరలకు నూటయాభై సెట్ల పుస్తకాలు యాభై మంది కొని, నా మానుషమును కాపాడినను, నాకు సివిలు ఖైదు తప్పును" అని తన చివరిదశలో ఆ మహా రచయిత వాపోయాడంటేనే అతని పరిస్థితి అప్పుడు ఎలా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. ఆ తర్వాత అనారోగ్యం కూడా అతన్ని బాగా కుంగదీసింది. తెలుగు పాఠకులపై చెరగని ముద్ర వేసిన సాక్షి వ్యాసాలను ఆ రోజుల్లో కుర్రకారుతో సహా ఎందరో ఎంతో ఆసక్తిగా చదివేవారు. ఆ రోజుల్లో అవి కలిగించిన సంచలనం అంతా యింతా కాదు. "జంఘాలశాస్త్రి" అనే పాత్ర ముఖతః పానుగంటి వారు సమకాలిక సాంఘిక దురాచారాల మీద, మూఢ విశ్వాసాల మీద పదునైన విమర్శలు చేసేవారు అని నండూరి రామమోహనరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. మృదుమధుర నవార్థభాసుర వచనరచనా విశారదులైన" మహాకవి ఆధునిక కాలమున ఎవరు అని ప్రశ్నించినచో నా ప్రత్యుత్తరము "పానుగంటి లక్ష్మీనరసింహారావు"గారని. .. నిబ్బరమైన పానుగంటి వచనమున కబ్బురపడని గద్యప్రేమికు లుండరని, నాటకములలో కన్యాశుల్కము ఎట్టిదో గద్య రచనములలో సాక్షి అటువంటిదని మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి పేర్కొన్నారు. ఆయన తెలుగు సాహితీ లోకాన్ని విడిచి తిరిగి రాని లోకాలకు పానుగంటి వారు వెళ్లినా, సాక్షి వ్యాసాలు మాత్రం చరిత్రలో చిరస్థాయిగా ఉండి పోయాయి. ఇప్పటికీ తెలుగు విద్యార్థుల పాఠ్యాంశాలలో ఈ వ్యాసాలను ప్రచురించడం ఆయనకు దక్కిన గొప్ప గౌరవమే. సుమారు ఇరవై సంవత్సరాలు ఆయన జీవితం సుఖంగా జరిగింది. ఆ రోజుల్లో దివాణం తరువాత వ్యయానికి వీరి గృహమే అనేవారు. ఆధునిక శ్రీనాథునిగా జీవించారు.

ఉద్యోగాల వలన, రచనల వలన విశేషంగా డబ్బు గడించినా దానిని నిలువ చేయడంలో శ్రద్ధ కనపరచ లేదు. ఆధునిక శ్రీనాథుని వలెనే అనుభవించి నన్నాళ్ళూ బాగా అనుభవించి, తుది రోజులలో పేదరికానికి ఋణ బాధకు లోనయ్యారు. మహారాజా వారు బాగా పోషించినా, పంతులుగారికి తుదిదశలో వైషమ్యాలేర్పడి, తమదగ్గర ఏనాడో చేసిన ఋణం కొరకు వారికి ఇచ్చే నూట పదహారు రూపాయల గౌరవ వేతనంలో కొంతభాగం తగ్గించ డానికి ఉత్తర్వులు జారీ చేశారు. వృద్ధాప్యంలో ఆయన అటు ఇటు తిరిగి సంపాదించ లేకపోయారు. చేతికి అందివచ్చిన కుమారులు ఉన్నా వారిని ఉద్యోగాలకు పంపలేక పోయారు. పానుగంటి కవి శేఖరుని దుస్థితి గురించి ఆయన వ్రాసిన లేఖను ఆంధ్రపత్రికలో యద్రవల్లి లక్ష్మీనారాయణ ప్రచురించాడు ... "నాకెవరును దానధర్మము చేయనక్కర లేదు. తగ్గింపు ధరలకు నూటయాభై సెట్ల పుస్తకాలు యాభై మంది కొని, నా మానుషమును కాపాడినను, నాకు సివిలు ఖైదు తప్పును". 1933 నుండి శారీరకంగా, మానసికంగా ఆయన ఆరోగ్యం చెడి పోయింది. 1935 లో పిఠాపురంలో ఉత్సవాలు నిర్వహించి పురజనులు ఘనంగా సన్మానించారు. ఈ ఉత్సవానికి చిలకమర్తి లక్ష్మీనరసింహం అధ్యక్షత వహించారు. పరిస్థితులు మారి, తీవ్ర మనస్తాపంతో ఈయన అక్టోబరు 7న, 1940లో మరణించాడు.

# కల్తీ మద్యం అమ్మకాలతో లక్ష కోట్లు దిగ మింగిన జగన్

**– జెడ్పీ మాజీ చైర్మన్ పూల నాగరాజు ధ్వజం**

**రాయదుర్గం నవంబర్ 2 (జనసూర్యశ్రీ):** సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి నాలుగున్నర లో కల్తీ మద్యం అమ్మకాలతో లక్ష కోట్లు దిగమింగాడని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకుడు ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ పూల నాగరాజు పేర్కొన్నారు. మద్యం టెండర్లలో చంద్రబాబు తప్పు చేశాడనడం సిగ్గుచేటని ఆరన ధ్వజమెత్తారు. గురువారం మీడియాకు పూల నాగరాజు ప్రకటన విడుదల చేశారు. నాలుగున్నరేళ్ళలో కల్తీ మద్యం అమ్మకాలతో లక్ష కోట్లు దిగమింగిన జగన్ రెడ్డి, నిస్సిగ్గులేకుండా టీడీపీ ప్రభుత్వంపై, చంద్రబాబుపై నిందలేస్తూ, మద్యం దోపిడీని ప్రజలకు తెలియకుండా చేయాలనుకుంటున్నాడన్నారు. రూపాయి అవినీతి నిరూపించకుండా స్కిల్ డెవలప్మెంట్ లో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారన్నారు. చంద్రబాబును జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతూ, ఫైబర్ గ్రిడ్, ఇన్నర్ రింగు రోడ్డు, అంగల్లు ఘటనలపైనా కేసు పెట్టి వేధించేందుకు ప్రయత్నించారన్నారు. చంద్రబాబుకు బెయిల్ తధ్యమని తెలియడంతో అప్పటికప్పుడు మద్యం టెండర్లలో ఏదో జరిగిపోయిందంటూ కేసు పెట్టడంతో జగన్ దిగజారుడుతనం తేటతెల్లమైందన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, జగన్ మద్యం కుంభకోణాన్ని ప్రజలకు వివరిస్తున్నందుకే తిరిగి మద్యం కుంభకోణాన్ని తెదేపా నేతలపై పెట్టి అణచివేసే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. జగ్గం సర్కార్లో ఈ నాలుగున్నర వేల ఏళ్ళు తప్పుడు కేసులు పెట్టడం తప్ప. ఏ కేసులో కూడా ఆధారాలు బయట పెట్టకుండా, కేవలం ఆరోపణలతో కాలం నెట్టుకొస్తున్నారని ధ్వజమెత్తారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని అణచివేయడమే లక్ష్యంగా కొల్లు రవీంద్రపై తప్పుడు కేసు పెట్టారని విమర్శించారు. మద్య నిషేధం చేసిన తర్వాతనే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని చెప్పిన ప్రమాణం ఏమైందని నిలదీశారు. జగన్ పాలనలోగతంలో ఎన్నడూ చూడని మద్యం బ్రాండ్లను, రెట్టింపు రేట్లకు అమ్ముతూ దాదాపు 40లక్షల మంది తీవ్ర అనారోగ్యానికి కారణమయ్యా దన్నారు. 30వేల మంది ప్రాణాలు తీసే మహిళల మాంగళ్యాలు తెంచాడన్నారు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కుతంత్రాలకు పాల్పడినా తెలుగుదేశం పార్టీ పోరాటాన్ని ఎవరూ అడ్డుకోలేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.



# రెండు దశాబ్దాలుగా.. భారత మాతకు సేవలు చేసిన సిపాయి.

-చిన్ననాటి కలలను కార్యచరణలో సఫలం చేసిన సిపాయి.
-విది నిర్వహణలో నిష్కలంకుడు.
-పదవి విరమణ పొందిన సిపాయి బసవరాజు.
-పదవి విరమణ పొందిన సిపాయికి గ్రామస్తులు అభినందనలు
-సిపాయికి గ్రామ పౌరులు ఘన సన్మానం.
-గ్రామ పౌరులకి సిపాయి ప్రత్యేక కృతజ్ఞతలు.

**కుందుర్పి :నవంబరు,2,(జనసూర్య శ్రీ):–** మండల పరిధిలోని నిజవల్లి గ్రామానికి చెందిన కాపు, నింగన్న కుమారుడు బసవరాజు తన చిన్నతనం నుండి భరతమాతకు సేవ చేయాలనీ లక్ష్యం. చిన్ననాటి కలలు లక్ష్యంగా పెట్టుకుని ఆదిశగా ముందుకు పయనించి కార్యచరణలో కలలను సహకారం చేసుకొని తన లక్ష్యాన్ని సునాయాసంగా చేదించి ఇతరులకు ఎందరికో ఆదర్శంగా నిలిచారు ఈ క్రమంలోనే బసవరాజు వృత్తి పట్ల త్రికరణశుద్ధిగా కసిగా పట్టుదలతో శ్రమించి ఇండియన్ ఆర్మీ లో విధులును నిర్వర్తించారు. తద్వారా ఆయన సిపాయిగా దేశ భారత మాతకు సేవలు చేశారు. సుమారు రెండు దశాబ్దాలుగా వివిధ ప్రాంతాలలో




విది నిర్వహణలో భాగంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భారతమాత కు సేవలు చేసి, తన సర్వీసులో ఏలాంటి అవంచనీయ సంఘటనలకు గురి కాకుండా, నిష్కలంకుడిగా, దిగ్విజయంగా విధులును సమర్థ వంత పూర్తిస్థాయిలో సేవలు చేసినట్టు తెలిపారు. అనంత జిల్లాలోని కళ్యాణదుర్గం తాలూకా పరిధిలోని కుందుర్పి మండలంలోని బుధవారం తన స్వంత గ్రామం నిజవల్లి ని చేరుకొన్నారు. గ్రామ ప్రజలు వీర జవాన్ ను పూలమాలలు వేసి , దుశావ కప్పి ఘనంగా సత్కారించినారు. భరత్ మాతాకీ జై అంటూ పెద్ద పెట్టున ప్రజలు నినాదాలు చేస్తూ ,అత్యంత ఘనంగా పండుగ వాతావరణం తలపించే రీతిలో ఊరేగింపు చేశారు. పదవి విరమణ చెందిన జవాన్ కాపు,బసవరాజు తమ గ్రామ ప్రజలకు తన మాతృభూమి కోసం నిరంతరం అహర్నిశలు శ్రమించి చేసిన సేవలను గుర్తించి నన్ను మర్యాదపూర్వకంగా గౌరవించినందుకు చాలా సంతోషంగా ఉందని ,నా గ్రామ పౌరులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియాజేసుకుంటున్నని పేర్కొన్నారు. తనకు సిపాయి వృత్తిలో అంకిత భావంతో పనిచేసినందుకు ఆత్మ సంతృప్తి లభించిందన్నారు.

## ఎన్నాళ్ళు ఈ కష్టాలు.. అగచాట్లు



రహదారి సౌకర్యం లేకపోవడం డోలి కష్టాలు
శతాబ్దాలుగా తీరని రహదారి సమస్యలు

**అనంతగిరి (అల్లూరి జిల్లా) నవంబర్ 02 (జన సూర్య శ్రీ):–** అనంతగిరి మండలంలో గుమ్మకోట పంచాయతీలో మేటువలస గ్రామం బీమవరం పీహెచ్ పరిధిలో సూరబోయి రమ్మయ్య అనే వ్యక్తి కి బాగులేక డోలిలో మోసుకొని వెళ్ళుతున్నారు. మేటువలస గ్రామస్తులు,గుమకోట నుండి శంకుపర్తి వరకు సుమారు గా 6 కోట్లు రోడ్డు మంజూరుయి 4 ఏళ్ళు అయిన పని జరగడం లేదు కారణం కుంభ రవిబాబు అనుసరుడు ఆయన బినామీ అయినా చంద్రమోహన్ మారుతీ రోడ్డు పని చేయడం లేదు. ఈ రోడ్డు వేరే వారు టెండర్ వచ్చిన రవిబాబు ఆయన అనుచరుడు చంద్రమోహన్ మారుతీ కి రోడ్డు పని మాటలాడి అప్పగించాడం చేయకుండా ఉండమం మూలమున నిజమైన ఆదివాసీల కష్టాలు తెలియని రవిబాబు రోడ్డు పని తాన అనుచరుడిని అప్పగించి ఆదివాసీ బాధలకు కారకుడు అవడం చాలా బాధాకరం సుమారుగా 5 కిలోమీటర్లు రోడ్డు పని తన అనుచరుడుతో చేయించ కుండా ఆదివాసీ కష్టం తెలుసు అనడం విడోరంగా ఉంది. అని గ్రామస్తులు వాపోతున్నారు. మండల అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించాలని గ్రామస్తులు తెలియజేశారు.

## అనంతపురం జిల్లాలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యురో సారథ్యంలో అక్టోబర్ నెలలో జరిగిన దాడులు, తదితర వివరాలు

జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్
24,672 టెట్రా పాకెట్లు, 1070 మద్యం సీసాలు స్వాధీనం
192 కేసులు నమోదు... 218 మంది అరెస్టు... 42 వాహనాలు సీజ్
ఇసుక అక్రమ రవాణాపై 26 కేసుల నమోదు, 26 మంది అరెస్టు... 26 వాహనాలు సీజ్

**అనంతపురం బ్యూరో నవంబర్ 2 ( జనసూర్యశ్రీ) :** అనంతపురం జిల్లాలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యురో సారథ్యంలో ఇతర రాష్ట్రాల మద్యం, ఇసుక అక్రమ రవాణాలపై అక్టోబర్ నెలలో దాడులు కొనసాగాయి. ఇతర రాష్ట్రాల నుండీ జిల్లాలోకి అక్రమంగా మద్యం తరలించకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా జిల్లాలో నాటు సారా తయారీ, నిల్వ, అక్రమ రవాణా, విక్రయాలపై నిఘా ఉంచారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యురో బృందాలు సంయుక్తంగా దాడులు నిర్వహించాయి. జిల్లా ఎస్పీ కెకేఏన్ అన్బురాజన్ ఆదేశాలు మేరకు సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ పర్యవేక్షణలో సెబ్ మరియు పోలీసు బృందాలు గత నెలలో జిల్లాలోకి అక్రమంగా ఇతర రాష్ట్రాల మద్యం రవాణా చేస్తుండటంపై దాడులు నిర్వహించి 24,672 టెట్రా పాకెట్లు, 1070 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు.



కర్నాటక నుండీ జిల్లాలోకి అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న వారిపై 192 కేసులు నమోదు చేసి 218 మంది నిందితులను అరెస్టు చేశారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి 26 కేసులు నమోదు చేసి 26 మందిని అరెస్టు చేశారు. ఇసుక అక్రమంగా తరలిస్తున్న 26 వాహనాలు సీజ్ చేశారు.

## అవినీతిని అంతమొందించడానికి ఆర్, టి, ఐ,ఓ వజ్రాయుధం.



అరుణోదయ ఆర్ ,టి, ఐ , చట్టం మండల కమిటీ ఎన్నిక...

**కుందుర్పి, నవంబర్ ,2, (జనసూర్య శ్రీ ):–** ప్రభుత్వ కార్యాలయంలో నెలకొన్న అవినీతిని అంతమొందించడానికి ప్రజల చేతిలో ఆర్టిఏ చట్టం సక్రమంగా సద్వినియోగం చేసుకుంటే ఓ వజ్రాయుధంలో దోహదపడుతుందని, మండల అరుణోదయ ఆర్టిఐ కమిటీ, అధ్యక్షుడు, హనుమంతు అన్నారు. గురువారం మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక రామస్వామి దేవాలయంలో సిపిఐ అనుబంధ సంస్థ, అరుణోదయ ఆర్టిఐ చట్టం మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మండల అధ్యక్షుడుగా, హనుమంతు, గౌరవ అధ్యక్షుడు,బి, గోపాల్, సలహాదారులు గా రామకృష్ణ, రామదాసు ,నాగభూషణలు, ఉపాధ్యక్షుడుగా, కే ఈరన్న, నాగరాజు, బిసలప్పలు సహాయ కార్యదర్శులుగా ప్రకాష్ ,రమేష్ కవితలు ను ఎన్నుకున్నట్టు పేర్కొన్నారు. అరుణోదయ ఆర్కే మండల కమిటీ సభ్యులుగా 19 మంది సభ్యులను నాగరాజు ,శివప్ప, హరిబాబులను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష కార్యదర్శులు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి పదవి కట్టబెట్టినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామన్నారు. ప్రభుత్వ కార్యాలయంలు లలో అవినీతి చోటు చేసుకుంటే, ఆర్టీఐ చట్టం ద్వారా అవినీతిపై దరఖాస్తు చేసి, అవినీతిని బట్టబయలు చేస్తామని తెలిపారు. తమను ఎన్నుకొన్నందుకు స.హ.కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహచర చట్టాన్ని ప్రతి ఒక్కరు స్వార్థం కోసం కాకుండా దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించిన కేజీబీవీ విద్యార్థినిలు.

-విద్యార్థులలో అభినందించిన యస్,ఓ...
-విజేతలు సుస్మిత ,అఖిల.



**కుందుర్పి, నవంబర్,2,(జన సూర్య శ్రీ):–** రాష్ట్రస్థాయిలో బాస్కెట్బాల్ పోటీలలో జరిగిన కుందుర్పి మండలం కేజీబీవీ విద్యార్థినిలు తమ చక్కటి ప్రతిభను కనబరిచి రాణించడం విశేషం. స్థానిక మండల కేంద్రంలో వున్న కేజీబీవీ విద్యాలయంలో ఒటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న అఖిల, సుస్మితల ను అక్టోబర్ 30న జరిగిన రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు అని తెలిపారు. గురువారం ఈ క్రమంలోనే బాస్కెట్బాల్ పోటీలలో మండల ఇంటర్ కేజీబీవీ విద్యార్థులు రాణించడం పట్ల చాలా గర్వంగా ఉందని, ఆ విద్యార్థులకు ఎస్,ఓ, ఉపాధ్యాయులును హర్షం వ్యక్తం చేసి, వారిని అభినందించారు. తమ విద్యాలయానికే కాక అనంత జిల్లాకి, విద్యార్థి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చినందుకు విద్యా కుసుమాలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ని కలిసిన గుంతకల్లు ఆర్డీఓ



**అనంతపురం, బ్యూరో నవంబర్ 02 (జనసూర్యశ్రీ) :** అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో గుంతకల్లు ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన వి.శ్రీనివాసులురెడ్డి గురువారం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు సజావుగా చేపట్టడం, జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ ను గడువులోపు పరిష్కరించడం, గుంతకల్లు ప్రత్యేక అధికారిగా హౌసింగ్ లక్ష్యాలను పూర్తి చేయడం, సకాలంలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం, రీసర్వే, ఓటర్ లిస్ట్ అప్డేట్ చేయడంలాంటి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓకి సూచించారు.

## శ్రీచైతన్య పాఠశాలలో నాసా కిట్ల పంపిణీ...



**అనంతపురం బ్యూరో నవంబర్ 2 (జనసూర్యశ్రీ) :** స్థానిక కమ్మభవన్ సమీప ప్రాంతంలో ను కోర్టు రోడ్ లోని ,శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలలో అమెరికాలోని స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ లో పాల్గొనే విద్యార్థులకు గురువారం శ్రీ చైతన్య విద్యాసంస్థల అనంతపురం జోన్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సుబ్బారెడ్డి గా చేతులమీదగా నాసా కిట్లు అందజేశారు ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సుబ్బా రెడ్డి మ మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశానికి చెందిన శాస్త్రవేతలకు ఒక ప్రత్యేక స్థానం ఉన్నదని, అలాంటి శాస్త్రవేత్తలు అందించిన స్ఫూర్తితో విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకొని అత్యుత్తమ ఫలితాలను సాధించాలని అన్నారు. చంద్రయాన్ 3 ప్రాజెక్ట్ విజయం సాధించిన క్షణాలను నెమరు వేసుకుంటూ విద్యార్థులు ఆ స్ఫూర్తితో తమ తమ ప్రాజెక్టులను అత్యున్నతమైన నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల సహకారంతో విజయవంతంగా పూర్తిచేయాలని శుభాకాంక్షలు తెలిపారు. ఇంతటి మంచి ప్రాజెక్టులను తయారు చేయడానికి, పిల్లల ప్రతిభ,పాటవాలను వెలికి తీయడానికి సహకరిస్తున్న తల్లిదండ్రులకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. గత సంవత్సరం ప్రకటించిన ఫలితలలో కూడా అనంతపురం జోన్ కి చెందిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు పంపిన న్యూ అపోలో ప్రాజెక్ట్ జాతీయస్తాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుందని తెలిపారు. ఈ కార్యకమంలో ప్రిన్సిపాల్స్ విశ్వనాథ్, తబసుమ్ డీన్స్ శ్రీనివాస్ రెడ్డి, రిషిబాల, సతీష్, సిరాజ్, మహేష్, అప్పలనాయుడు, నాసా ఇంచార్జ్ లు విద్యాసాగర్, సతీష్ ,ఏఓ గోపాల్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల సమస్యలు తీర్చండి..



ఎంపీడీవోకు జనసేన పార్టీ నేత రాందాస్ చౌదరి వినతి...

**మదనపల్లి నవంబర్ 2 (జనసూర్య శ్రీ) :** గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల సమస్యలను పరిష్కారం చేయాలని గురువారం మదనపల్లి ఎంపీడీవో దుర్గాప్రసాద్ కు జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రామదాసు చౌదరి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ప్రతి గుమ్మానికి జనంలోకి జనసేన కార్యక్రమాన్ని గురువారం నుంచి చేపట్టనున్నది మదనపల్లి మండలం కోళ్లబైలు పంచాయతీ వైఎస్ఆర్ కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాలనీ ప్రజలు ( నల్లగుట్టవార )లో గత 30 రోజుల నుండి త్రాగునీరు బోరు చెడిపోయిందని జనసేన పార్టీ నాయకులు గంగారపు రాందాస్ చౌదరి దృష్టికి తీసుకు రావడం జరిగింది. సమస్యను పరిష్కారం చేయాలని ఎంపీడీఓకి రాందాస్ చౌదరి ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం , వైఎస్ఆర్ కాలనీ ప్రజలతో కలసి వైయస్ఆర్ కాలనీలో త్రాగునీరు, రోడ్లు, వీధి దీపాలు గురించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము విన్నవించిన సమస్యల పట్ల ఎంపీడీఓ సానుకూలంగా స్పందించడం జరిగిందని చెప్పారు అధికారులు త్వరగా స్పందించి కాలనీ వాసుల నీటి దాహార్తి తీర్చకపోతే జనసేన పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పి.వి.సిద్దారెడ్డి





**నంబులపూలకుంట. నవంబర్ 2 (జనసూర్య(శ్రీ) :** మండల పరిధిలోని నంబులపూలకుంటబి2 సచివాలయం పరిధిలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని గురువారం కదిరి శాసనసభ్యుడు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యవసాయానికి పెద్ద పీట వేశారు, రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమగు విత్తనకాయలను కేంద్రాలలోనే అందుబాటు లోఉంచారన్నారు. గతంలో విత్తనాకాయలను తీసుకోవాలం టే మండల కేంద్రంలో రోజుల తరబడి రైతులు వేచి ఉండే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ఆ పరిస్థితికి వి ముక్తి కలిగించి రైతు భరోసా కేంద్రాలలోనే విత్తన కాయలను అందుబాటులో ఉంచడం, వ్యవసాయసానికి అవసరమైన వ్యవసాయ పనిముట్లు, క్రిమిసంహారక మందులను సబ్సిడీ ధరలకు అందజేయడం, రైతు తాను పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతు భరోసా కేంద్రంలోని ప్రభుత్వం కొనుగోలు చేసేయడం జరుగుతున్నదన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలోహయాంలో రైతులను మోసం చేసి ఏ విధంగా ఇబ్బంది పెట్టారో ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. ఆ పరిస్థితికి పూర్తిగా స్వస్తి చెబుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి నేరుగా సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతున్నదన్నారు. అనంతరం మంచి భవనాన్ని నిర్మించిన కాంట్రాక్టర్ ను దృశ్యాలువతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యుడు, సర్పంచులు, జె సి ఎస్ ఇన్చార్జులు, వివిధ శాఖల చైర్మన్ లు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సోషియల్ మీడియా సోదరులు, పోలింగ్ బూత్ మేనేజర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కన్వీనర్లు, సంబంధిత అధికారులు మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి..

**నవంబర్ 5న జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయండి...**

**ఏఐటీయూసీ, ఏపీ రైతు సంఘం పిలుపు...**




**మదనపల్లి నవంబర్ 2 (జనసూర్య (శ్రీ) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి పిలుపునిచ్చారు. నవంబర్ 5న ఆదివారం మదనపల్లి ఎస్ టి యు టీవీ రెడ్డి భవన్ లో కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న జిల్లా స్థాయి సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ గురువారం ఏఐటీయూసీ ఏపీ రైతు సంఘం నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నవంబర్ 28-29 తేదీల్లో విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తున్నారు ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ఈనెల 5వ తేదీన కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడిగా మదనపల్లిలో సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సుకు ఆహ్వానితులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, ఏపీ రైతు రాష్ట్ర నాయకుడు కాటమయ్య పాల్గొంటారని తెలిపారు. దేశంలో వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయంతో కొత్తగా వ్యవసాయ భూములను కొనుగోలు చేసిన దాఖలాలు లేవన్నారు. రైతాంగం పండించే పంటలకు గిట్టుబాటు ధరలు ప్రభుత్వాలు కల్పించలేదని వారు ఆరోపించారు. కొన్ని సంస్థల సర్వేలలో పంటలకు 38 శాతం తక్కువ ధరలు అందిం చడం వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని తేలిందని తెలిపారు. రైతుల ఆత్మహత్యలునివారించేందుకు, వ్యవసాయాన్ని లాభదాయక రంగంగా మార్చేందుకు స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామన్న హామీని తుంగలో తొక్కిందని అన్నారు. నూతన విద్యుత్ చట్టాన్ని నాలుగు లేబర్ కోడ్లను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, కార్మికులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలనుఅమలుచేయడంలో వైఫల్యం చెందారని ఆరోపించారు. ప్రభుత్వ స్కీముల్లో పనిచేస్తున్న స్కీం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివారంమదనపల్లిలో జరిగే సదస్సులో జిల్లాలోని కార్మిక వర్గం, రైతాంగం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ అధ్యక్ష, కార్యదర్శిలు ఖాదర్ భాషా, తిరుమల, అయూబ్, తదితరులు పాల్గొన్నారు.

## అవార్డుల ప్రదానోత్సవం లో పాల్గొన్న మంత్రి ఉషశ్రీ చరణ్.



**కళ్యాణదుర్గం నవంబర్ 2 (జనసూర్యశ్రీ ) :**విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్లో ఏ ర్పాటు చేసిన వైయస్ఆర్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ , సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సహచర మంత్రులతో పాటు రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్ర శ్రీమతి కే.వి.ఉషాశ్రీ చరణ్ పాల్గొన్నారు.

## నేడు మాజీ ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆధ్వర్యంలో ఉచిత మేగా వైద్య శిబిరం..



**మదనపల్లి నవంబర్ 2 (జనసూర్య (శ్రీ) :** మదనపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా నేతృత్వంలో శుక్రవారం జరిగే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని దిగ్విజయం చేయాలని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆదేశాల మేరకు స్థానిక బెంగళూరు బస్టాండ్ లోని టిడిపి కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశంలో బాలు స్వామి నాగూర్ వలి, నవీన్ చౌదరి, బాలమాలి శేఖర్, నాగమణిలు మాట్లాడారు .మదనపల్లి పట్టణంలోని అమ్మ ఆసుపత్రి ఆధ్వర్యంలో శేష్ మహల్ వెనుక డాక్టర్ చలపతి ఇల్లు సమీపాన గుండె జబ్బులు, బీపి, షుగర్, థైరాయిడ్ దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న ప్రజలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరుగు తుందన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం.సి.సందీప్, డాక్టర్ ఇ.అంకితా రెడ్డి, డాక్టర్ ఇ.జాన్ ఇసాక్, డాక్టర్ మనోహర్ కుమార్ లు ఈ వైద్య శిబిరంలో పాల్గొంటారన్నారన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## మట్కా బీటా అరెస్ట్



**మడకశిర నవంబర్ 2( జన సూర్యా (శ్రీ).:** పట్టణంలోని మట్క రాస్తున్న రంగ ధామప్ప గుడ్డంపల్లి గ్రామ నివాసి అయిన యువకుడ్ని గుర్తించి అదుపులోకి తీసుకొని ఆయన వద్ద మట్కా చీటీలను 29, 980 లను నగదును, ఒక మొబైల్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై లోకేష్ తెలిపారు.మట్కా నిర్వహికుడు పై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు, మండల పరిదిలో,పట్టణంలో గాని అసాంఘిక కార్యకలాపాలకు చోటు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు, కానిస్టేబుల్ బసవరాజు పాల్గొన్నారు .

## అన్నమయ్య జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ గా... డాక్టర్ లోకవర్ధన్ నియామకం..



**మదనపల్లి నవంబర్ 2 (జనసూర్య (శ్రీ) :** అన్నమయ్య జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ గా ప్రముఖ డాక్టర్ లోకవర్ధన్ నియమితులయ్యారు. గురువారం ఈమేరకు కు లోకవర్ధన్ ను జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేట్ గా నియమిస్తూ రాష్ట్ర వైద్య శాఖ నుండి ఉత్తర్వులు అందాయి. ఈయన అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలో వైద్యశాఖకి సంబంధించి పలు ఉన్నత పోస్టులు నిర్వహించారు. ఎంతో కీలకమైన ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ గా లోకవర్ధన్ ను నియమించిన ందుకు పలువురు డాక్టర్లు హర్షం తెలిపారు.

## ముగిసిన ఓడిసి బాబా ఆరాధనోత్సవం



**ఓబుల దేవర చెరువు నవంబర్ 2(జనసూర్య (శ్రీ) :** మండల కేంద్రంలో వెలసిన హజరత్ ఓడిసి బాబా సన్నిధిలో ఆరాధోత్సవం గురువారం భక్తి శ్రద్ధలతో ముగిసింది. చివరి రోజు వందలాది మంది భక్తులు పాల్గొని బాబా సమాధిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థన చేశారు. వచ్చిన భక్తాదులకు బయప రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాబా సమాధిని ఎస్సై బి.మల్లికార్జున రెడ్డి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వెన్నెల హెూటల్ అస్లాం,హెయిర్ స్టైల్ హరి తదితరులు పాల్గొన్నారు

## ఎలాంటి కేసులు లేకపోయినా టిడిపి నాయకులను స్టేషన్ కు తీసుకెళ్లడం మానాలి..

**ఇలా మళ్లీ చేస్తే మీ పైన న్యాయపోరాటం చేస్తాం..**

**టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసులు రెడ్డి హెచ్చరిక...**



**మదనపల్లి నవంబర్ 2 (జనసూర్య (శ్రీ) :** ఎలాంటి కేసులు లేకపోయినా తెలుగు తమ్ముళు ను పోలీస్ స్టేషన్ కు పిలిపించి నాయకులను వేధించడం మంచి పద్ధతి కాదని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాస రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు గురువారం అయిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల నగరంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులను,సానుభూతిపరులను పోలీసులు స్టేషన్ కు పిలిపించి వేధిస్తున్నారని తెలిపారు. స్థానిక పోలీసులు తెదేపా పార్టీ శ్రేణులు, భయభ్రాంతులకు గురి చేసి వేధిస్తున్నారని మండిపడ్డారు .ప్రజాస్వామ్యం నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందన్న విషయాన్ని తెలుసుకోవాలని సూచించారు. ఇటువంటి చర్యలు చేపడితే పోలీసుల పై న్యాయ పోరాటం చేస్తామని గుర్తు చేశారు. పోలీసులు పాల్పడుతున్న తీరుకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చెందకూడదని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో రోజురోజుకు పెరుగుతున్న ఆదరణను చూసి వైసిపి నాయకులు పోలీసులు అడ్డుపెట్టుకొని ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని, తెలుగుదేశం కార్యకర్తలు ఎవరు ఆందోళన చందాల్సిన అవసరం లేదన్నారు..

## సమాచార హక్కు పరిరక్షణ సంఘం అధ్యక్షురాలుగా టి. మనోప్రియా ఏకగ్రీవంగా ఎన్నిక




**గుంతకల్ టౌన్ నవంబర్ 2 ( జనసూర్య (శ్రీ):**పట్టణంలోని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ భవనం నందు జిల్లా సమాచార హక్కు పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో గురువారం గుంతకల్ నియోజకవర్గ సమాచార హక్కు పరిరక్షణ సంఘం కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఇందులో గుంతకల్ పట్టణానికి చెందిన శివప్రియ ఫౌండేషన్ అధ్యక్షురాలు టి. మనోప్రియాని గుంతకల్ నియోజకవర్గ సమాచార హక్కు పరిరక్షణ సంఘం అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు మనోప్రియా ప్రసంగిస్తూ అవినీతిని రూపుమాపడానికి సహ చట్టం ఎంతగానో దోహద పడుతుందని సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలను జాగృతి పరచడానికి అనేక సామాజిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా జింకల వేణు గోపాల్ ను ట్రెజరర్ గా తలారి ఆనందరాజును వర్కింగ్ ప్రెసిడెంట్ గా పాండురంగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కమిటీ సభ్యులు కూడా ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు హెూన్నూరప్ప సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ షౌకత్ అలీ పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈవో రాముడు ప్రధాన కార్యదర్శి చలపతి ఉపాధ్యక్షుడు భీమన్న తదితరులు పాల్గొన్నారు అలాగే అనంతరం గుంతకల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు కూడా విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సాలాభాను అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## నేచర్ సంస్థ ఆధ్వర్యంలో పెసా కమిటీలకు శిక్షణ కార్యక్రమం.



**అనంతగిరి (అల్లూరి జిల్లా) నవంబర్ 02 (జన సూర్య (శ్రీ):-** మండలంలోని టోకూరు పంచాయతీ బగ్మారవలస ట్రైబల్ ఫౌండేషన్ కార్యాలయంలో నేచర్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ బాలరాజు ఆదేశానుసారం పెదబిడ్డ, కాశీపట్నం, కొత్తూరు, కొండిబ, టోకూరు పంచాయతీల పైసా కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ చందర్రావు పాల్గొని షెడ్యూలు ప్రాంతాలలో నివసించే ప్రజలకు స్వయంపాలన అందించడానికి పెసా చట్టం 1996లో పార్లమెంట్ చే ఆమోదించబడిందని ఈ షెడ్యూల్ ప్రాంతాలలో గ్రామసభలను బలోపేతం చేయడానికి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి రాష్ట్రాలు నియమాలను రూపొందించిందని తెలిపారు. రాజ్యాంగం గిరిజన ప్రాంతాలకు సంబంధించి గవర్నర్లకు, ట్రైబల్ కమిషనర్ ,ఐటిడిఏ కు ప్రత్యేక అధికారాలను ఇచ్చిందని ప్రధానంగా షెడ్యూల్ తెగలకు సంబంధించి భూమికి సంబంధించిన లావాదేవీలను తనిఖీ చేయడానికి తద్వారా సమాజానికి చెందిన ప్రజలు వారి హక్కులను కోల్పోకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ప్రసాద్ మాట్లాడుతూ నేచర్ సంస్థ అనంతగిరి, అరకువేలి, డుంబ్రిగూడ, మండలంలో 18 పంచాయతీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పనిచేస్తుందని సంక్షేమ పథకాలు వివరాలు అర్హతలు క్లుప్తంగా వివరించారు. ప్రతి గ్రామంలో ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందకపోయినా తమ వంతు చేయూత ఇవ్వాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్లు బంగారు బాబు ,రవికుమార్ ,కమ్యూనిటీ మొబిలైజర్లు రామ్మూర్తి, రాంబాబు, సుమిత్ర, శేఖర్, అంజలి, బుజ్జి, వరలక్ష్మి ,చైతన్య , కృష్ణ బాబు,పాల్గొన్నారు.

## మట్కా బీటర్ అరెస్ట్



**మడకశిర నవంబర్ 2( జన సూర్యా (శ్రీ).:** పట్టణంలోని మట్క రాస్తున్న రంగ ధామప్ప గుడ్డంపల్లి గ్రామ నివాసి అయిన యువకుడ్ని గుర్తించి అదుపులోకి తీసుకొని ఆయన వద్ద మట్కా చీటీలను 29, 980 లను నగదును, ఒక మొబైల్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై లోకేష్ తెలిపారు.మట్కా నిర్వహికుడు పై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు, మండల పరిదిలో,పట్టణంలో గాని అసాంఘిక కార్యకలాపాలకు చోటు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు, కానిస్టేబుల్ బసవరాజు పాల్గొన్నారు .

# దొంగ కేసులతో వేధింపులు మద్యంలో దోచుకుంటూ చంద్రబాబుపై కేసా?

**జీవోలిచ్చిన అజేయ కల్లాం 'రెడ్డి'ని విచారించరా :బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శిబిఎం ఆదినారాయణ**

**శింగనమల నవంబర్ 2 (జనసూర్యశ్రీ) :** తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ మాట్లాడుతూ రూపాయి అవినీతి నిరూపించకుండా స్కిల్ డెవలప్మెంట్లో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారు.జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతూ.. ఫైబర్ గ్రిడ్, ఇన్నర్ రింగు రోడ్డు, అంగల్లు ఘటనలపైనా కేసు పెట్టి వేధించేందుకు ప్రయత్నించారు. నిన్నటికి నిన్న చంద్రబాబుకు బెయిల్ తథ్యమని తెలియడంతో అప్పటికప్పుడు మద్యం టెండర్లలో ఏదో జరిగిపోయిందంటూ కేసు పెట్టారు. పైగా, చంద్రబాబు రాజకీయ సభల్లో పాల్గొనకూడదని, ప్రెస్ మీట్స్ పెట్టకూడదంటూ హైకోర్టులో పిటిషన్లు వేసి జగన్ రెడ్డి తన పిరికి తనాన్ని బయట పెట్టుకున్నాడు.కేసులు పెట్టడం, నిందలేయడం తప్ప నాలుగున్నర ఏళ్ళగా చంద్రబాబు రూపాయి అవినీతిచేశాడని ఇంత వరకు కూడా నిరూపించలేకపోయారు. జీవోలిచ్చిన అజేయ కల్లాం 'రెడ్డి'ని జగన్ రెడ్డి ఇంత వరకు కనీసం విచారణ కూడా జరపలేదు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, జగన్ రెడ్డి మద్యం కుంభకోణాన్ని ప్రజలకు వివరిస్తున్నందుకే తిరిగి మద్యం కుంభకోణాన్ని తెలుగుదేశం నేతలపై పెట్టి అణచివేసే కుట్ర చేస్తున్నారు.నాలుగున్నరేళ్ల పాలనలో తప్పుడు కేసులు పెట్టడం తప్ప ఏ కేసులో కూడా ఆధారాలు బయట పెట్టకుండా, కేవలం ఆరోపణలతో కాలం నెట్టుకొస్తున్నారు.చంద్రబాబు నాయుడుకి బెయిల్ వస్తుందనే భయంతో తానుదోచుకుంటున్న మద్యం కుంభకోణాన్ని చంద్రబాబుకు ఆపాదించే ప్రయత్నం చేశారు.అడ్డగోలుగా కేసులు, తప్పుడు ఆరోపణలు చేయడం తప్ప జగన్ రెడ్డి సాధించిందేమీ లేదు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని అణచివేయడమే లక్ష్యంగా కొల్లు రవీంద్రపై తప్పుడు కేసు పెట్టారు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కుతంత్రాలకు పాల్పడినా తెలుగుదేశం పార్టీ పోరాటాన్ని ఎవరూ అడ్డుకోలేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరిస్తున్నాం.మద్యంలో దోచుకున్నదెవరో పసిపిల్లాడూ చెబుతాడు. నాలుగేళ్లలో కల్తీ మద్యం అమ్మకాలతో రూ.24వేల కోట్లు దిగమింగిన జగన్ రెడ్డి, నిస్సిగ్గుగా టీడీపీ ప్రభుత్వంపై, చంద్రబాబుపై నిందలేస్తూ, మద్యం దోపిడీని ప్రజలకు తెలియకుండా చేయాలనుకుంటున్నాడు రాష్ట్రంలోని



మద్యం అమ్మకాలు, తయారీ, సరఫరా, డిస్టిలరీపైపై జగన్ రెడ్డి సీబీఐ విచారణ కోరగలడా? ప్రివిలేజ్ ఫీజు తగ్గించారనే ఆరోపణ పచ్చి అబద్ధం.. ప్రివిలేజ్ ఫీజుకి సంబంధించి, మద్యం వ్యాపారుల్ని విజ్ఞప్తితో నాటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్రఖజానాకు రూ.1800 కోట్ల ఆదాయం వచ్చింది. అప్పటికే మద్యం దుకాణాల లైసెన్స్ పొందిన వారు ఎవరైనా సరే, ప్రభుత్వానికి రూ. లక్ష పూచీకత్తు సమర్పించి లేబుల్ రిజిస్ట్రేషన్ పొందే వెసులు బాటు కల్పించింది. అదే తప్పు అయితే మరి నేడు వైసీపీ ప్రభుత్వం దాదాపు 100కు పైగా మద్యం బ్రాండ్లకు ఎలా అనుమతి ఇచ్చిందో జగన్ రెడ్డి.. వాసుదేవరెడ్డి సమాధానం చెప్పాలి.డిస్టిలరీల ఏర్పాటు, వాటి అనుమతులకు సంబంధించి నాటి ప్రభుత్వం ఐ.ఏ.ఎస్ అధికారులు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ లు చార్టెడ్ అకౌంటెంట్స్ కమిటీ సూచనల ప్రకారమే వ్యవహరించింది. జగన్ ప్రభుత్వం చెప్పిన పీ.ఎం.కే, విశాఖ డిస్టిలరీల విషయంలో గత ప్రభుత్వం పక్షపాతంతో వ్యవహరిస్తే, అవే డిస్టిలరీలు ఇప్పటికీ ప్రభుత్వ పెద్దల అధీనంలో ఎలా కొనసాగుతున్నాయి? స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుకి మధ్యంతర బెయిల్ వస్తుందని తెలిసే జగన్.. తాను ఆడమన్నట్టు ఆడే వాసుదేవరెడ్డి ద్వారా మద్యం కేసు పెట్టించాడు.రాష్ట్రంలో జరుగుతున్న మద్యం మాఫియా వెనకున్న పాత్రధారితోనే తప్పుడు ఆరోపణలు చేయించి, చంద్రబాబుపై కేసు పెట్టించారు.జగన్ అధికారంలోకి రాగానే, తన మద్యం దోపిడీకి పనికొస్తాడని ఏరికోరి వాసుదేవరెడ్డిని తెలంగాణ నుండి ఏపీకి రప్పించి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా, డిస్టిలరీస్ కార్పొరేషన్ ఛైర్మన్గా నియమించాడు.కల్తీ మద్యం అమ్ముతూ దాదాపు 40 లక్షల మంది ఆరోగ్యాన్ని పాడు చేశాడు. 30వేల మంది బలైపోయారు.జగన్ తన దోపిడీ కోసం తీసుకొచ్చిన నూతన మద్యం విధానం వల్ల ప్రభుత్వ ఖజానాకు ఎలాంటి ఆదాయం రాకపోయినా, తాడేపల్ల ప్యాలెస్కు మాత్రం వేలకోట్లు చేరాయి. నాలుగేళ్లలో కల్తీ మద్యం అమ్మకాలతో లక్ష కోట్లు దిగమింగిన జగన్ రెడ్డి.. మద్యం టెండర్లలో చంద్రబాబు తప్పు చేశాడనడం సిగ్గుచేటు గత ప్రభుత్వం రాష్ట్రంలో అమలుచేసిన మద్యం పాలసీలో వినియోగదారుడికి తనకు నచ్చిన మద్యం కొనుక్కునే ఛాయిస్ ఉండేది. ఆ మద్యం కూడా తక్కువధరకు లభించేది. కానీ నేడు జగన్ రెడ్డి పాలనలో నచ్చిన బ్రాండ్ దొరకదు. జగన్ అమ్మించే కల్తీ మద్యం తప్ప రాష్ట్రంలో మరే బ్రాండ్ల మద్యం దొరకడంలేదు.

**మద్య నిషేధం ఏమైంది జగన్ రెడ్డి::** అధికారంలోకి వస్తే మద్యాన్ని పూర్తిగా నిషేధిస్తా. ఫైవ్ స్టార్ హోటళ్లకు మాత్రమే పరిమితం చేస్తానని ఎన్నికలకు ముందు జగన్ రెడ్డి ఊరూరా తిరిగి హామీలిచ్చాడు.మద్య నిషేధం చేసిన తర్వాతనే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని కూడా ప్రమాణం చేశాడు. కానీ, అధికారంలోకి రాగానే మద్యం బ్రాండ్లను పరిచయం చేసి దోపిడీకి తెరలేపాడు. రాష్ట్రంలోని డిస్టిలరీలన్నింటినీ చేజేతుల్లో పెట్టుకుని కల్తీ మద్యం తయారీ చేస్తూ, వాటినే తాగాలంటూ ప్రజల నెత్తిన రుద్దుతూ వేల కోట్లు వెనకేసుకున్నాడు. గతంలో ఎన్నడూ చూడని మద్యం బ్రాండ్లను, రెట్టింపు రేట్లకు అమ్ముతూ ప్రజల జేబులు గుల్ల చేశాడు. నాలుగేళ్లలో దాదాపు 40లక్షల మంది తీవ్ర అనారోగ్యానికి కారణమయ్యాడు. 30 మహిళల మాంగళ్యాలు తెంచాడు. వేల మంది ప్రాణాలు తీసిన ఈ జగన్ రెడ్డి చంద్రబాబు ఏదో చేశాడంటూ కేసు పెట్టడం జగన్ రెడ్డి పైశాచికత్వానికి నిదర్శనం అని ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లోఆయన మాట్లాడినట్లు పేర్కొన్నారు.

## తిరుపతిలో నెల్లూరు పెద్దారెడ్డి చాపల పులుసు స్టార్ట్

**తిరుపతి** తిరుపతిలో నెల్లూరు పెద్దారెడ్డి చాపల పులుసు రెస్టారెంట్ హెడ్ కుకింగ్ కిచన్ సెంటర్ ను జబర్దస్త్ ఆర్టిస్ట్ కిరాక్ ఆర్పి గురువారం ప్రారంభించారు. తరువాత ఆర్పీ మాట్లాడుతూ హైదరాబాదులో నెల్లూరు పెద్దారెడ్డి చాపల పులుసు ను ప్రజలు స్వాగతించారని సిటీ లో అందుకే నాలుగు ప్రాంతాలలో ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఏపీలో అనంతపురం లో హోటల్ నిర్మాణ పనులు సాగుతున్నాయని తిరుపతిలో హెడ్ కిచెన్ సెంటర్ తో పాటు మరో నాలుగు ప్రాంతాలలో నెల్లూరు పెద్దారెడ్డి చాపల పులుసు రెస్టారెంట్ ను నగర ప్రజలకు అందుబాటులో కి త్వరలో తెస్తున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా చాపల పులుసు ఎంత ఫేమస్ అంటే అందరికీ తెలుసు. చేపలు పేరు ఎత్తగానే గుర్తుచేది నెల్లూరు పేరే అని చెప్పారు. సినీ ఇండస్ట్రీలో అవకాశాలు ఉన్న ...చులకన చేసే వాళ్ళు ఎక్కువమంది ఉండడంతో సొంతంగా బ్రతకాలని ఆలోచనతో నెల్లూరు పెద్దారెడ్డి చాపల పులుసు రెస్టారెంట్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. నెల్లూరు పెద్దారెడ్డి చాపల పులుసు ప్రత్యేకత కట్టెల పొయ్యి మీద వండడం. పాతకాలంలో కట్టెల పొయ్యి వంటకాలు ఎంతో రుచికరంగా ఉండేవని తెలిపారు. నెల్లూరు పెద్దారెడ్డి చాపల పులుసు రెస్టారెంట్ ను పెట్టాలన్న ఆలోచన ను మెగాస్టార్ చిరంజీవి తమ్ముడు నాగేంద్రబాబు కు మొదటగా తెలియజేశానని ఆయన సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని హామీ ఇచ్చి తోడ్పాటు అందించాడని కొనియాడారు. త్వరలో తిరుపతి నగరంలో మొత్తం ఐదు ప్రాంతాలలో నెల్లూరు పెద్దారెడ్డి చాపల పులుసు బ్రాంచ్లు ఒకేసారి సినీ తారలు రాజకీయ నాయకులతో ప్రారంభిస్తున్నామని మీడియాకు తెలిపారు.

# ఎన్నికల్లో అతి విశ్వాసం ప్రమాదకరం

**పార్టీ క్యాడర్ ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలి**

**గడప గడపకు వెళ్లి ఓటర్లను పలకరించి మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేయాలి**

**రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ పిలుపు**



**వేములవాడ :** అతి విశ్వాసం చాలా ప్రమాదకరం. ఓవర్ కాన్ఫిడెన్స్ లోకి పోతే దెబ్బ తింటాం. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలను సీరియస్ గా తీసుకొని క్షేత్రస్థాయిలో పనిచేయాలి అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం వేములవాడ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, బి ఆర్ ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్స్, సీనియర్ నాయకులు, పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసే వరకు పార్టీ ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గడపగడపకు వెళ్లి ఓటర్ లతో వ్యక్తిగతంగా మాట్లాడి మన రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను మరోసారి గుర్తుచేయాలని మనోజ్ కుమార్ సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యంగా యువతి యువకులను ఆత్మవిశ్వాసంలోకి తీసుకోవాలని, వారి ఓటింగ్ పై ప్రధానంగా దృష్టిని కేంద్రీకరించాలని వినోద్ కుమార్ పార్టీ క్యాడర్ కు సూచించారు. ఎవరు అవునన్నా కాదన్నా గ్రామ స్థాయిలో సర్పంచులు, వార్డ్ మెంబర్లు, పట్టణాల స్థాయిలో కౌన్సిలర్లు, నగరాల స్థాయిలో కార్పొరేటర్ల పాత్ర ఎన్నికలలో కీలకంగా ఉంటుందని, వారంతా ఇంటింటికి వెళ్లి ఓటర్లతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించాలని వినోద్ కుమార్ సూచించారు. రాష్ట్రంలో బిజెపి పరిస్థితి అధ్వానంగా తయారైందని రాష్ట్రంలో ఆ పార్టీ పాతాలంలోకి పోయిందని, దీనివల్ల కాంగ్రెస్ కొంత లేచినట్లు కనిపిస్తోంది తప్ప రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపిలకు రాజకీయంగా స్థానం లేదని వినోద్ కుమార్ వివరించారు. వేములవాడ పట్టణాన్ని గొప్పగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ గుర్తు నిశ్చయంతో ఉన్నారని, రానున్న రోజుల్లో వేములవాడ పట్టణ స్వరూపమే మారిపోతుందని వినోద్ కుమార్ అన్నారు. వేములవాడలో కొలువుతీరిన దక్షిణ కాశీ క్షేత్రం అయినా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని గొప్ప పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు బృహత్ కార్యాచరణను ఇప్పటికే సీఎం కేసీఆర్ రూపొందించారని, త్వరలోనే ఈ కార్యచరణ ఊపందుకుంటోంది వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి రాజు, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పోల్కం రాజు, పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు కాపలదారుగా ఉంటా

**నిర్మల్ :** తెలంగాణ ప్రజలకు కాపలదారుగా ఉంటా .. అందుకే ఆలోచించి ఓటేయండి అని సీఎం కేసీఆర్ ఓటర్లను పార్ధించారు.ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే పార్టీ గెలవాలి.. అప్పుడే ప్రజల కోరికలు తీరుతాయి.. అందుకే ఆలోచించి ఓటేయాలి అని సీఎం కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. నిర్మల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.తెలంగాణ వచ్చిన తర్వాత మూడోసారి రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఎలక్షన్లు వస్తాయి పోతాయి.. ఎన్నికలు అన్నప్పుడు అన్ని పార్టీల అభ్యర్థులు పోటీ చేస్తారు. అందర్నీ ఒకటే ప్రార్థిస్తున్నాను. 75 ఏండ్ల స్వతంత్ర దేశంలో ఇప్పటికి ప్రజాస్వామ్య పరిణితి రాలేదు. ఏ దేశాల్లో అయితే అది వచ్చిందో ఆ దేశాలు ముందుకు దూసుకుపోతున్నాయి. ఎన్నో రెట్లు ముందు ఉన్నాయని కేసీఆర్ తెలిపారు.నేను చెప్పే మాటలను గ్రామాల్లో, బస్తీల్లో చర్చ పెట్టాలని కేసీఆర్ సూచించారు. కారణం ఏందంటే.. ఎలక్షన్లు వచ్చాయి. రెండో మూడో నాలుగో పార్టీలు పోటీ చేస్తాయి. ఇంద్రకరణ్ రెడ్డి



లాగా ఇతర పార్టీల నుంచి కూడా ఎవరో ఒకరు పోటీలో ఉంటారు. 30న ఓట్లు వేస్తారు. 3న లెక్క తీస్తారు. ఎవరో ఒకరు గెలుస్తరు. ప్రజాస్వామ్య దేశంలో పార్లమెంటరీ డెమోక్రసీలో ప్రజలకు ఒక వజ్రాయుధం ఓటు. మీ ఓటు మీ తలరాతను లిఖిస్తది వచ్చే ఐదేండ్లు. పార్టీల అభ్యర్థులు మంచి చెడు తెలుసుకోవాలి. అభ్యర్థులు గెవడంతో ప్రభుత్వం ఏర్పడతుంది. ఏ ప్రభుత్వం ఏర్పడితే లాభమేనేది చర్చ జరగాలి. ప్రతి పార్టీ చరిత్ర చూడాలి. ఆయా పార్టీల హయాంలో ఏం జరిగిందో ఆలోచించాలి. ఎన్నికలు రాగానే ఆగమాగం కావొద్దు.. పార్టీ వైఖరి తెలుసుకోవాలి. ఏ పార్టీ ప్రజల గురించి ఆలోచిస్తది.. నడవడి ఎట్ల ఉన్నది అనేది గమనించాలి. అప్పుడు ఎన్నికల్లో ప్రజలు గెలుస్తరు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే పార్టీ గెలుస్తే మీ కోరికలు నెరవేరుతాయి అని కేసీఆర్ పేర్కొన్నారు.బీఆర్ఎస్ పుట్టిందే ప్రజల కోసం, హక్కుల కోసం, నీళ్లు, నిధులు, నియామకాల కోసం అని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లో నష్టం రాకుండా ఉండాలని ఆలోచించే కాపలదారే బీఆర్ఎస్. ప్రజల హక్కుల కోసం 15 ఏండ్లు నిర్విరామంగా పోరాడి, చివరకు చావు నోట్లో తలకాయపెట్టి సాధించుకున్నాం. రెండు సార్లు బీఆర్ఎస్ను ఆశీర్వదించారు. తెలంగాణ రాకపోతే నిర్మల్ జిల్లా అయ్యేదా..? ఇవన్నీ ఆలోచించాలి. నిర్మల్ జిల్లాను చేయించింది ఇంద్రకరణ్ రెడ్డినే. ఆదిలాబాద్ జిల్లాలో ఏం చేద్దాం ఎన్ని జిల్లాలు చేద్దామని ఆలోచించాం. ఆదిలాబాద్తో పాటు మంచిర్యాల చేయాలని నిర్ణయించాం. ఇంద్రకరణ్ రెడ్డి మళ్లీ గంట తర్వాత వచ్చారు.

## టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ

**సంఘమిత్ర అధ్యక్షులు సోద్దల పెంచలయ్య**

**బద్వేలు :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో సంఘమిత్ర స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని సంఘమిత్ర కార్యాలయంలో టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా శిక్షణ ఇచ్చి టైలరింగ్ సర్టిఫికెట్లు పంపిణీ చేసిన కార్య క్రమంలో కడప జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ హనుమంతు వెంకటసుబ్బయ్య సగర కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ గానుగపెంట రమణమ్మ మహిళలకు టైలరింగ్ ట్రైనింగ్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ నిరుద్యోగ మహిళలకు చేతివృత్తుల ద్వారా ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు సంఘమిత్ర సంస్థ చేస్తున్న శిక్షణల ద్వారా మహిళలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్ సగర కార్పొరేషన్ చైర్మన్ గానుగపెంట రమణమ్మ వైసిపి సీనియర్ నాయకులు గానుగ పంట బంగారు సీనయ్య మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి స్వచ్ఛంద సేవా సంస్థలు చేస్తున్న సేవలు ప్రతి ఒక్కరూ

## ప్రాజెక్టుల నీటిలో తాగునీటి కి మొదటి ప్రాధాన్యత

**జిల్లాలో ఖరీఫ్ - 2023 పంట కాలానికి మైనస్ 22.6 శాతం తక్కువ వర్షపాతం నమోదు**

**రబీ - 2023 పంట కాలానికి సంబంధించి ఇప్పటి వరకు 93.7 శాతం లోటు వర్షపాతం నమోదు**

**అధిక నీటిని వినియోగించే వరి, మొక్క జొన్న, వేరుశనగ, ఉద్యాన పంటలను సాగు చేయకూడదని రైతులకు సూచన**

**జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**



**అనంతపురం, నవంబర్ 02 : (జన సూర్య శ్రీ బ్యూరో) :** జిల్లాలో ఖరీఫ్ - 2023 పంట కాలానికి సంబంధించి సాధారణ వర్షపాతం 319.7 మిల్లీ మీటర్లకుగాను మైనస్ 22.6 శాతం తక్కువ వర్షపాతం అనగా 247.4 మిల్లీ మీటర్లు నమోదు అయిందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే రబీ - 2023 పంట కాలానికి సంబంధించి ఇప్పటి వరకు 93.7 శాతం లోటు వర్షపాతం నమోదు అయిందన్నారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులు మరియు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని మొత్తం 28 కరువు మండలాలను ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లాలో వుండే ప్రాజెక్టులు అయిన హెచ్.యల్.సి మరియు హెచ్.యన్.యస్.యస్ ద్వారా విడుదలయ్యే నీటిని తాగునీటి కోసం మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. లిఅలాగే జిల్లాలో జూన్ నుండి అక్టోబర్ మాసం వరకు లోటు వర్షపాతం నమోదు అవడం వలన మరియు ప్రాజెక్టులలో నీటి లభ్యత తక్కువగా ఉండడం వలన భూగర్భ జలాలు 7.76 మీటర్ల నుండి 9.94 మీటర్లకు పడిపోవడం జరిగిందని తెలిపారు. కావున అధిక నీటిని వినియోగించే పంటలు (వరి, మొక్క జొన్న, వేరుశనగ మరియు ఉద్యాన పంటలు) సాగు చేయకూడదని రైతులకు సూచించారు. అలాగే బోర్ల కింద సాగును కూడా తగ్గించుకోవాలని, ఇందుకు జిల్లా రైతాంగం సహకరించాలని కోరారు. అలాగే ప్రస్తుత రబీ సీజన్లో వర్షాభావ పరిస్థితుల వలన వర్షాధారం కింద సాగయ్యే పప్పుశనగ సాగు కూడా శ్రేయస్కరం కాదన్నారు. అధిక పెట్టుబడి పెట్టి రైతులు నష్ట పోకూడదని సూచించారు.

## మహిళా సంఘాలకు రూ 1.50 కోట్లు పంపిణీ




**ఓబుల దేవర చెరువు నవంబర్ 2(జనసూర్య శ్రీ) :** ఎడిసిసి బ్యాంక్ లో జరిగిన మహిళా సంఘాల సమావేశంలో మహిళా సంఘాలకు రూ.1. 50 లక్షలు రుణాలను ఎడిసిసి బ్యాంక్ జిల్లా మేనేజర్ లిఖిత పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి మరిన్ని రుణాలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆమె కోరారు. అతి తక్కువ వడ్డీ రేటు తో మహిళా సంఘాలకు,పాడిఆవులకు, బంగారు రుణాలు అందిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ సమావేశంలో జనరల్ మేనేజర్ సురేఖ,స్థానిక బ్యాంక్ మేనేజర్ అర్చన,అసిస్టెంట్ మేనేజర్లు ప్రవల్లిక,బ్రహ్మచారి గీతాంజలి తో పాటు సహకార సంఘం అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి,శివారెడ్డి,సీఈఓ లు రామ్మోహన్,రామాంజనేయులు సూరినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కొనసాగుతున్న సెబ్ దాడులు .




**పుట్టపర్తి రూరల్, నవంబర్ 2 (జనసూర్య శ్రీ) :**శ్రీ సత్య సాయి జిల్లా పరిధిలోని పలు గ్రామాల్లో సెబ్ అధికారుల సమక్షంలో గురువారం దాడులు నిర్వహించి పలు కేసులను నమోదు చేశారు. జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో ముమ్మరంగా దాడులు కొనసాగించారు.ఇందులో భాగంగా హిందూపూర్ సెబ్ స్టేషన్ పరిధి లో సేవామందిరం , హిందూపూర్ లో ఎన్డిపిఎల్ కేసు నమోదు చేసి, ముద్దాయి దగ్గరున్న 75 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లుస్వాధీన పరుచుకున్నారు. మడకశిర సెబ్ స్టేషన్ పరిధి లో నరసప్ప అనే వ్యక్తి ఇంటి ముందు 20 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనపరుచుకున్నారు. కదిరి సెబ్ స్టేషన్ పరిధి బాలప్పగారి తాండా, కదిరి మండలం లో 105 బెల్లపు ఊటను ధ్వంసం చేసారు. కొడికొండ చెక్ పోస్ట్ లో వెహికల్ చెకింగ్ లో ద్విచక్రవాహనం మీద 48 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనపరుచుకున్నారు. అతని మీద కేసు నమోదు చేసి వెహికల్ ను సీజ్ చేసారు .

## హనుమాపురం లాలుస్వామికి ప్రత్యేక పూజలు



**కనేకల్ నవంబర్ 02(జన సూర్య శ్రీ) :** అనంతపురం జిల్లాలోని మొహరం అంటేనే గుర్తు వచ్చేది గూగూడు కుల్లాయి స్వామి. రెండు కనేకల్ మండలం హనుమాపురం లాలుస్వామి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి గురువారం లాలు స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ గురువారం దేవాలయం ప్రాంగణమంతా విద్యుత్ కాంతులతో, పుష్పలంకరణతో అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు, చదివింపులు నిర్వహించారు. ఈ లాల స్వామి దేవాలయమునకు మండలంలోని వివిధ గ్రామాల నుండే గాక కర్ణాటక బళ్లారి తదితర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ప్రతి గురువారం వచ్చి స్వామివారి దర్శించుకుని తమ మొక్కలను తీర్చుకుంటున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రూరల్ బ్యాంక్ అధ్యక్షులు పైనేటి తిమ్మప్ప చౌదరి. పైనేటి సతీష్. గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# దటీజ్.. కాజోల్!



సినిమా పరిశ్రమలో చాలా కొద్దిమంది నటీమణులు మాత్రమే ఎక్కువకాలం కొనసాగ గలుగుతున్నారు. అందులో కాజోల్ దేవగన్ ఒకరు. సుమారు 31 సంవత్సరాల పాటు చిత్రసీమలో కొనసాగడం అంటే మామూలు విషయం కాదు.అటువంటి కాజోల్ 1992లో తన మొదటి సినిమా 'బేఖుది' తో మొదలు పెట్టి ఈరోజు వరకు సినిమాలు, వెబ్ సిరీస్ లలో నటిస్తూ, కాజోల్ తన అందచందాలతో ఇంకా యువనటీమణులకి తానేమీ తీసిపోను అన్నట్టుగా వున్నారు. ఈ సంవత్సరం 'లస్ట్ స్టోరీస్2' అనే సినిమాలో నటించిన కాజోల్, తరువాత 'ది ట్రయల్' అనే వెబ్ సిరీస్ లో కూడా నటించింది. ఈ వెబ్ సిరీస్ లో కాజోల్ నటనని అందరూ ప్రశంసించడమే కాకుండా, ఆమె ఇందులో చాలా బోల్డ్ పాత్ర చేసిందని కూడా అన్నారు. అలాగే ఈమధ్య దసరా ఉత్సవాల్లో కాజోల్ చాలా చురుకుగా పాల్గొనడమే కాకుండా సప్తమి, అష్టమి, నవమి ఈ మూడు రోజులు తన కుటుంబ సభ్యులు అందరితో సంబరాలు చెయ్యడమే కాకుండా, వచ్చిన చాలామంది అతిధులకు భోజనాలు కూడా ఏర్పాటు చేసింది కాజోల్. ఆ మూడు రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో తన కుటుంబం, తన తల్లి, నటి అయిన తనూజ, అలాగే అజయ్ దేవగన్ తరపున బంధువులు, అందరితో చాలా సందడిగా దసరా ఉత్సవాలు జరుపుకున్న కాజోల్ ఆ ఫోటోలను అన్నీ తన సాంఘీక మాధ్యమంలో పోస్ట్ చేసింది. అలాగే తన మూడు రోజుల దసరా సంబరాలకు బాలీవుడ్ నుండి ఎంతోమంది హాజరయ్యారు. అందులో ముఖ్యంగా రాణి ముఖర్జీ, జయ బచ్చన్ కూడా వున్నారు. వీరితో పాటు చాలామంది బాలీవుడ్ నటీనటులు కాజోల్ ఆహ్వానం మేరకు హాజరయ్యారు. కాజోల్, అజయ్ దేవగన్ కుమారుడు యుగ్, సోదరి కుమారుడు అమన్ దేవగన్ ఇద్దరూ వచ్చిన అతిధులకు భోజనాలు వడ్డిస్తూ ఎంతో భక్తి శ్రద్ధలతో దసరా పండగా చేసుకుంది కాజోల్. 49 ఏళ్ల కాజోల్ ఈరోజుకి ఎంతో గ్లామర్ గా ఉంటూ, తన అందచందాలతో, నటనతో అందరినీ మెప్పిస్తూ, సినిమాలు, వెబ్ సిరీస్ లు చేసుకుంటూ వెలుతోంది.

# సలార్‌తో ఇంకో మెట్టు ఎక్కబోతున్నాను



టాలీవుడ్ ప్రేక్షకులతోపాటు వరల్డ్‌వైడ్‌గా ఉన్న పాన్ ఇండియా మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సినిమాల్లో టాప్‌లో ఉంటుంది 'సలార్' ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన టీజర్‌లో గూస్‌బంప్స్ తెప్పించే విజువల్స్ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ డైరెక్ట్ చేస్తున్న సలార్ రెండుపార్టులుగా రాబోతుండగా. డిసెంబర్ 22 ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఇదిలా ఉంటే.. ఈ సినిమాలో జగపతిబాబు రాజమన్నార్ పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ విడుదల దగ్గరపడుతున్న నేపథ్యంలో సలార్‌పై సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాడు. ఈ మూవీ విడుదల అయ్యాక "సలార్‌తో పై మెట్టు ఎక్కబోతున్నాను" అంటూ జగపతిబాబు ట్విట్ చేశాడు. దీంతో ఈ మూవీలో జగ్గుభాయ్ రోల్ ఎంత క్రూరంగా ఉంటుందా అని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు.

# రీతూ వర్మకు బ్రేక్ వచ్చేనా



అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్ననానుడి మన హైదరాబాదీ రీతూవర్మకు వంద శాతం సరిపోతుంది. అందానికి అందం, నటన, గ్లామర్ ఉన్నప్పటికీ ఎందుకనో స్టార్ స్టేటస్‌ను అందుకోలేక పోతున్నది. వరుస బెట్టి పెద్ద హీరోల చిత్రాలు చేస్తున్నా రావలిసినంత మైలేజ్ అమ్మడికి రావడం లేదు. ఓ అడుగు ముందుకేస్తే రెండడుగులు వెనకకు అన్న చందంగా పరిస్థితి ఉంది. ఇప్పటి వరకు చేసిన 16 సినిమాల్లో అధిక శాతం విజయాలే ఉన్నా ఈ సుందరికి అదృష్టం అంతగా కలిసి రావడం లేదు. తెలుగులో గత సంవత్సరం ఒకే ఒక జీవితం సినిమా తర్వాత మరో స్ట్రెయిట్ తెలుగు సినిమాలో కనిపించలేదు. హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన ఈ అమ్మడు మొదట 2012లో అనుకోకుండా అనే షార్ట్ ఫిలిం ద్వారా వెలుగులోకి వచ్చింది. అందులో నటనకు గాను అవార్డు సైతం దక్కించుకుంది. ఆ తర్వాత జూ.ఎన్టీఆర్ బాద్ షా సినిమాలో కాజల్ ఫ్రెండ్‌గా నటించి తొలిసారి వెండితెరకు పరిచయం అయింది. ఆపై.. హీరోయిన్‌గా నా రాకుమారుడు, ప్రేమ ఇష్క్ కాదల్, నాని ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాల్లో నటించినా 2016లో విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన పెళ్లి చూపులు సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత టక్ జగదీశ్, వరుడు కావలెను, ఒకే ఒక జీవితం సినిమాలు చేసింది. సినిమాల్లో నిండైనా చీరకట్టులో అచ్చ తెలుగమ్మాయి పాత్రల్లో నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక అభిమానులను సంపాదించుకున్న ఈ భామ సోషల్ మీడియాలో మాత్రం అందుకు విరుద్ధంగా హాట్ హాట్ ఫొటోలు షేర్ చేస్తూ కుర్రకారును నిద్రకు దూరం చేస్తున్నది. గతంలోనే గ్లామర్ పాత్రలు చేయడానికి కూడా సిద్ధమే అని ముద్దుగుమ్మ చెప్పినప్పటికీ సినిమా అవకాశాలు మాత్రం పొందలేకపోతున్నది. లేకుంటే రీతూవర్మే కావాలని ఛాన్స్‌లను తగ్గించుకుంటుందా అని అభిమానులు అనుకుంటున్నారు. తెలుగులోనే కాకుండా స్టార్ హీరోలు దుల్కర్ సల్మాన్‌కు జోడీగా రీతూవర్మ తమిళంలో చేసిన కన్నుమ్ కన్నుమ్ కొల్లయ్యదితాల్ (కనులు కనులు కలిశాయంటే), విశాల్‌తో ఈ మధ్య చేసిన మార్క్ అంటోనీ మంచి విజయాన్ని సాధించినప్పటికీ అమ్మడి కేరీర్ మాత్రం తోటి హీరోయిన్స్‌కు సమానంగా స్పీడందుకోవడం లేదు. ప్రస్తుతం చియాన్ విక్రమ్ వంటి స్టార్ హీరోతో చేస్తున్న దృవనక్షత్రం సినిమా ఒకటి మాత్రమే చేతిలో ఉంది. ఎప్పుడో 2017లో ప్రారంభమైన ఈ సినిమా అన్ని అవరోధాలను అధిగమించి ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైంది. దీంతో అమ్మడు తన ఆశలన్నీ ఈ చిత్రంపైనే పెట్టుకున్నది.

# తంగలాన్‌లో నాకు డైలాగ్‌లు లేవు

## చియాన్ విక్రమ్



'పొన్నియన్ సెల్వన్' వంటి భారీ హిట్ తర్వాత కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ నటిస్తున్న తాజా చిత్రం 'తంగలాన్' 'కబాలి', 'కాలా', 'సర్పట్ట పరంపర' చిత్రాల ఫేమ్ పా రంజిత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. కొన్ని దశాబ్దాల క్రితం కోలార్ గోల్డ్ మైన్స్ (కేజీఎఫ్)లో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందినట్లు టీజర్ చూస్తే అర్థమవుతుంది. ఇక ఈ సినిమాలో విక్రమ్ లోకల్ ట్రైబల్ చీఫ్ పాత్రలో నటిస్తున్నాడు. గోల్డ్ మైన్స్ సమీపంలోని గ్రామ ప్రజలకు, ఆంగ్లేయులకు మధ్య యుద్ధ సన్నివేశాలు కనిపిస్తున్నాయి. టీజర్‌లో విక్రమ్ చాలా భయంకరంగా కనిపిస్తున్నాడు. ఒక వైపు కత్తి పట్టుకొని అందరిని నరికేస్తూ.. మరోవైపు పాముని రెండు ముక్కలుగా చేసి పడేస్తున్నట్టు చూపించారు. 'తంగలాన్' టీజర్ గమనిస్తే.. బంగారం, రక్తం, కన్నీటి చుట్టూ సాగే కథ అని తెలుస్తుంది. విక్రమ్ లుక్, టీజర్ విజువల్స్, నేపథ్య సంగీతం అన్నీ అద్భుతంగా ఉన్నాయి. ఒక్క డైలాగ్ కూడా లేని ఈ టీజర్ సినిమాపై ఉన్న అంచనాలను రెట్టింపు చేసింది. ఇక ఈ సినిమా విడుదల కోసం సినీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ టీజర్ విడుదల సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో విక్రమ్ ఒక షాకింగ్ న్యూస్ పంచుకున్నాడు. ఈ మూవీలో తన రోల్ గురించి మాట్లాడుతూ.. ఈ సినిమాలో నాకు డైలాగులు లేవు. 'శివపుత్రుడు' సినిమాలో ఎలా ఉంటానో ఈ సినిమాలో కూడా అలానే ఉంటాను అంటూ విక్రమ్ కుండ బద్దలు కొట్టాడు. ఇక ఈ మాటతో ఫ్యాన్స్ షాక్ తిన్నారు. డైలాగ్‌లు లేకుండా విక్రమ్‌తో పా రంజిత్ ఏం ప్లాన్ చేశాడని అభిమానులు సోషల్ మీడియాలో చర్చించుకుంటున్నారు. ఈ చిత్రంలో మాళవికా మోహనన్, పార్వతి తిరువొతు ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తుండగా.. 'సర్పట్ట పరంపర' ఫేమ్ పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీ రోల్స్ పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేల్ రాజా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాను తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో వచ్చే ఏడాది జనవరి 26న విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

Printer,Publisher and owned by: OGETI BHASKARA, printed at M/S Bhaskara publications,Bhairava nagar,anantapuramu, Andhra Pradesh,Published from Dno 5/134, 7th cross, Bhairava nagar,anantapuramu,515001. State editor:ogeti BhaskaraCell :9440520683Email.bhaskar.ogeti@gmail.com R.N.I.no-APTEL16159